TELANGANA SHASANA SABHA

TELTEL/2016/68867

# తెలంగాణ శాసనసభ

ఎడిటర్ : పోలగోని రాజేష్

తెలుగు దినపత్రిక

Published from Hyderabad, Rangareddy, Nalgonda, Mahabubnagar, Khammam | సంపుటి : 2 | సంచిక : 86 | పేజీలు : 8 | ఆదివారం 25 ఆగస్టు 2024 | వెల : 4/-

రిపోర్టర్లు కావలెను...

పి.వెంకటేష్

# రంగారెడ్డి జిల్లా నుండి ఇతర జిల్లాలకు బదిలీపై వెళ్లిన ఉద్యోగులకు సన్మానం





**ఏడుగురు జిల్లా అధికారులను సన్మానించిన కలెక్టర్ శశాంక, అదనపు కలెక్టర్ ప్రతిమసింగ్**

రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ ఆగస్టు 24 శాసనసభ న్యూస్ ప్రతినిధి: ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి తన సర్వీసులో బదిలీ అనేది తప్పదని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక అన్నారు. ఇటీవల బదిలీ పై రంగారెడ్డి జిల్లా నుండి ఇతర జిల్లాలకు వెళ్ళిన జిల్లా అధికారులకు శనివారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనంలోని సమావేశ మందిరంలో కలెక్టర్ శశాంక, అదనపు కలెక్టర్ ప్రతీమా సింగ్, డిఆర్ఓ సంగీతతో కలిసి సన్మానం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లా నుండి ఇటీవల బదిలీ పై ఏడుగురు జిల్లా అధికారులు ఇతర జిల్లాలకు వెళ్ళడం జరిగిందని అన్నారు. ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి తన సర్వీసులో బదిలీ అనేది ఉంటుందని, తప్పదన్నారు. ఒకచోట పని చేసినప్పుడు అక్కడి వాతావరణంతో, ప్రజలతో మమేకం అవుతామని అన్నారు. మీరంతా రంగారెడ్డి జిల్లాతో ఉన్న మంచి జ్ఞాపకాలతో వెళుతున్నారని, ఎన్నికల సమయంలో, ప్రముఖుల పర్యటనలో జిల్లా యంత్రాంగానికి మీరు, సిబ్బంది సహకారం అందించడం వలన ఎన్నికలను విజయవంతంగా నిర్వహించామని అన్నారు. అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్ మాట్లాడుతూ జిల్లా నుండి బదిలీ పై వెళ్ళిన అధికారులు ఈ జిల్లాలో పని చేసిన విధంగా బదిలీ పై వెళ్ళిన చోట కూడా ఇదే స్ఫూర్తిని కొనసాగించాలని అన్నారు. బదిలీపై జిల్లాకు వచ్చిన అధికారులకు ఈ సందర్భంగా స్వాగతం పలికారు. జిల్లా కలెక్టర్ శశాంక, అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్, డిఆర్ఓ సంగీతతో కలిసి బదిలీ పై వెళ్ళిన అధికారులైన వ్యవసాయ శాఖ అధికారి గీతారెడ్డి, ఉద్యానవన శాఖ అధికారి నీరజ గాంధీ, డీసీసీఓ ధాత్రి దేవి, జిల్లా పౌర సంబంధాల అధికారి పద్మశ్రీ, సివిల్ సప్లయ్ డిఎమ్ఓ విజయలక్ష్మి లకు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్ ఓ సంగీత, ఏఓ సునీల్, ఆర్డీఓలు సూరజ్ కుమార్, అనంత్ రెడ్డి, వెంకట్ రెడ్డి, వేణు మాధవ్, జిల్లా గ్రామీణాభివృద్ధి పిడి శ్రీలత, జిల్లా పంచాయతీ అధికారి సురేష్ మోహన్, వ్యవసాయ శాఖ అధికారి నర్సింహ రావు, ఉద్యానవన శాఖ భాగ్యలక్ష్మి, డీసీసీఓ సుధాకర్, ఎస్.సి కార్పొరేషన్ అధికారి ప్రవీణ్ కుమార్ రెడ్డి, జిల్లా పరిశ్రమల అధికారి శ్రీలక్ష్మి, జిల్లా సంక్షేమ శాఖ అధికారి పద్మజా రమణ, జిల్లా సివిల్ సప్లయ్ అధికారి మనోహర్ రాథోడ్, ఎన్.ఐ.సి అధికారి స్వర్ణలత, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ పర్యాటక అభివృద్ధికి

# చేయూత నివ్వండి

- కేంద్ర పర్యాటక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షేకావత్ ను కలిసిన మంత్రి జూపల్లి
- తెలంగాణ పర్యాటకాన్ని అభివృద్ధి చేసేందుకు అన్ని రకాల మార్గాలను అన్వేషిస్తున్నాం
- ప్రత్యేక ప్రణాళికతో ముందుకు వెళ్లుతున్నాం

న్యూఢిల్లీ

తెలంగాణ పర్యాటక రంగ అభివృద్ధికి చేయూతనివ్వాలని కేంద్ర పర్యాటక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షకావత్ను రాష్ట్ర టూరిజం, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు కోరారు. శనివారం ఢిల్లీలోని గజేంద్ర షకావత్ క్యాంపు కార్యాలయంలో ఆయనతో మంత్రి జూపల్లి సమావేశమయ్యారు. తెలంగాణలో టూరిజం అభివృద్ధికి కావాల్సిన వనరులు పుష్కలంగా ఉన్నాయని జూపల్లి తెలిపారు.పర్యాటక అభివృద్ధికి నిధులిస్తే టూరిజాన్ని కొత్త పుంతలు తొక్కిస్తామని ఆయన - మిగతా3లో

## రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి


# ఏం చేస్తున్నట్టు

హైదరాబాద్

బీఆర్ఎస్ పాలనలో తెలంగాణ వైద్య రంగం ఉన్నత శిఖరాలకు చేరిందని మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. దేశానికే ఆదర్శంగా నిలిచిందని అన్నారు. అనేక విప్లవాత్మక పథకాలకు, తెలంగాణ రాష్ట్రం శ్రీకారం చుట్టి విజయ వంతంగా అమలు చేసిందని తెలిపారు. నిర్దిష్టమైన ప్రణాళిక, పటిష్టమైన చర్యలతో వైద్యరంగంలో అట్టడుగున ఉన్న తెలంగాణను దేశంలోనే అగ్రస్థానంలో నిలిపిందని హరీశ్‌రావు అన్నారు. కానీ ఈ తొమ్మిది నెలల కాంగ్రెస్ పాలనలో వైద్య, ఆరోగ్య రంగం పూర్తిగా నిర్లక్ష్యానికి గురైందని - మిగతా3లో



## ఆర్ఓఆర్ 2024 చట్టం బిల్లుపై అవగాహన సదస్సు





**రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్, అగస్టు 24 శాసనసభ న్యూస్ ప్రతినిధి:** శనివారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనంలోని సమావేశ మందిరంలో ప్రస్తుత 2020 రెవెన్యూ (ఆర్ ఓ ఆర్) చట్టం వల్ల కలిగే ఇబ్బందులను తొలగించి రైతులకు ఉపయోగకరమైన చట్టాన్ని తీసుకొచ్చేందుకు గాను రాష్ట్ర ప్రభుత్వం నూతన ఆర్ఓఆర్ 2024 చట్టం బిల్లుపై అవగాహన కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ శశాంక, అదనపు కలెక్టర్ ప్రతీమా సింగ్ తో కలిసి షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ , ధరణి ఛైర్మన్ కొందండ రెడ్డి, ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్, బార్ అసోసియేషన్ మెంబర్ కొండల్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు.

ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతులకు ఇంకా మెరుగైన భూ రికార్డుల విధానాన్ని తీసుకువచ్చేందుకు 2020 చట్టం స్థానంలో 2024 చట్టం తెచ్చే క్రమంలో భాగంగా మీ నుండి, రైతుల నుండి క్షేత్ర స్థాయిలో సూచనలు, సలహాలు తీసుకోవడం జరుగుతున్నదని అందుకే బహిరంగ చర్చను ఏర్పాటు చేసినట్లు తెలిపారు . ఈ సమావేశం ప్రారంభం ముందు చెవెళ్ళ ఆర్డీఓ సాయిరాం పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా నూతన ప్రతిపాదిత రైట్స్ ఆఫ్ రికార్డ్ (ఆర్ ఓ ఆర్ )చట్టంపై, 20 సెక్షన్లపై సమావేశానికి హాజరైన వారందరికీ వివరించారు. అంతేకాక 2020 ఆర్వోఆర్ చట్టం, 2024 ప్రతిపాదిత చట్టాల లోని తేడాలను సైతం వివరించారు. అనంతరం ధరణి ఛైర్మన్ కొందండ రెడ్డి మాట్లాడుతూ రైతుకు కలిగే ఇబ్బందులను పరిష్కరించే అవకాశం చట్టంలో ఉండాలని, అలాగే తప్పులు సవరించే అవకాశం చట్టం కల్పించాలని, 2020 లో ఏర్పాటు చేసిన చట్టంలో అప్పీళ్లకు అవకాశం లేదని ,కొత్త చట్టంలో వాటికి స్థానం కల్పించడం జరుగుతున్నదని, ఎక్కడైనా పొరపాటు జరిగితే సవరించే అవకాశం సైతం నూతన ప్రతిపాదిత చట్టంలో ఉందని, రానున్న అసెంబ్లీ, శాసనమండలి సమావేశాలలో కొత్త చట్టాన్ని ప్రవేశపెట్టి అమలులోకి తీసుకొచ్చేందుకు అవకాశం ఉందని ఆయన తెలిపారు. ప్రస్తుతం వేల సంఖ్యలో బోగస్ పాస్ పుస్తకాలు ఉన్నాయని ,పాసు పుస్తకాలు ఉన్నవాళ్లకి భూములు లేవని ,ఇలాంటివన్ని తొలగించి పారదర్శక చట్టాన్ని తీసుకువచ్చేందుకు చేస్తున్న ప్రయత్నంలో భాంగా నూతన రెవెన్యూ చట్టంపై మన జిల్లా వ్యాప్తంగా అభిప్రాయాలను సేకరించి కొత్త చట్టం తెచ్చేందుకు కృషి చేయడం జరుగుతున్నదని, కొత్త చట్టం పట్ల చాలామంది అభినందిస్తున్నారని, మార్పులు ,చేర్పులు సూచిస్తున్నారని తెలిపారు. ఈ చర్చా వేదిక లో పాల్గొన్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ ప్రస్తుత చట్టంలో ఇబ్బందులను సులభంగా పరిష్కరించే పరిష్కారం కొత్త చట్టం ద్వారా అమలవుతుందన్న నమ్మకం తనకుందని ,రైతులకు ఇబ్బందులు లేనప్పుడే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని, ఇది ప్రజా పాలన, అన్ని పార్టీల యొక్క అభిప్రాయాలు తీసుకోవాలన్నారు. భవిష్యత్తులో ఏలాంటి ఆటంకం రాకుండా పెద్దలతో సూచనలు తీసుకున్నామన్నారు. గ్రామ, మండల స్థాయిలో రైతు పక్షాన ఉండి రైతులు, ప్రజా ప్రతినిధిలు, సంఘాల నాయకులు కలిసి చేసినవే అన్నారు. ధరణిలో మార్పులు తెవాల్సిన అవసరం ఉన్నందున ప్రభుత్వం రైతులకు ఇచ్చిన మాట ప్రకారం రైతులకు అనుకూలమైన చట్టాలను తెస్తుందన్నారు. ఈ ముసాయిద బిల్లు రైతులకు ఒక మంచి భవిష్యత్తును ఇవ్వబోతుందని తెలిపారు. ఈ సమావేశంలో డిఆర్ ఓ సంగీత, ఆర్డీఓలు సాయిరాం, అనంతరెడ్డి, వెంకట్ రెడ్డి, వెంకట మాదవ రావు, ఎమ్మార్వోలు, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.



# అస్సోంలో బాలికపై సామూహిక అత్యాచారం

**గ్యాంగటక్ :** మొన్న కోల్?కతాలో.. నిన్నముంబైలో.. ఇవి కేవలం వెలుగులోకి వచ్చిన ఘటనలు మాత్రమే.. వెలుగుచూడని సంఘటనలు ఇంకెన్నో.. ముక్కుపచ్చలారని చిన్నారుల నుంచి పండు ముసలి వరకు ఆడదైతే చాలు.. అన్న చందంగా అఘాయిత్యాలు.. రోజుకో దారుణం వెలుగుచూస్తోంది. తాజాగా మరో ఆటవిక ఘటన చోటుచేసుకుంది. అసోంలోని నాగాం జిల్లాలో అత్యంత పాశవికంగా.. ఒళ్లు గగుర్పొడిచే తీరులా ఘాతుకానికి ఒడిగట్టారు. ఎందుకీ వికృత చేష్టలు.. ఇదీ.. దేశవ్యాప్తంగా జరుగుతున్న మహిళలపై అత్యాచారాలు, హత్యలపై నిత్యం చూస్తూ.. వింటూ.. విసిగి వేసారిపోతున్నారు జనం.ముక్కుపచ్చలారని బాలిక..చదువుకునేందుకు వెళ్లి ట్యూషన్ అయిపోయాక ఇంటికి వస్తున్న సమయంలో మాటు వేసి ముగ్గురు మానవ కృరమృగాలు అఘాయిత్యానికి పాల్పడ్డారు. అసోంలోని నాగావ్ జిల్లాలో చోటు చేసుకుంది. సేఫ్ ఇంటికి తిరిగొస్తదనుకున్న తల్లిదండ్రులకు ప్రాణాపాయస్థితిలో ఇంటికి చేరుకుంటే తల్లిదండ్రుల పడ్డ వేదన అంతా ఇంత కాదు. కట్టలు తెంచుకున్న ఆవేశం రోడ్లపైకి వచ్చింది. అసోం వ్యాప్తంగా నిరసనలు వెల్లువెత్తున్నాయి. మానవ మృగాలు ఆకృత్యాలను నిలదీస్తున్నాయి.ఇదిలాఉండగా, ఈ కేసులో కీలక నిందితుడు ఈ ఉదయం కస్టడీ నుంచి తప్పించుకునేందుకు ప్రయత్నించి మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. తఫుజల్ ఇస్లామ్‌గా గుర్తించిన నిందితుడిని తెల్లవారుజామున 4 గంటలకు క్రైమ్ రీకన్‌స్ట్రక్షన్ కోసం నేరం జరిగిన ప్రదేశానికి తీసుకువెళుతున్నారు. ఆ తర్వాత పోలీసుల అదుపు నుంచి తప్పించుకుని అసోంలోని నాగావ్ జిల్లాలోని డింగ్ వద్ద చెరువులో దూకాడు. సెర్చ్ ఆపరేషన్ చేపట్టిన రెండు గంటల తర్వాత స్టేట్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ సహాయంతో అతని మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు.ట్యూషన్ ముగించుకుని ఇంటికి వస్తున్న 14ఏళ్ల బాలికపై ముగ్గురు కామాంధులు అత్యాచారం చేసిన ఘటన అసోంలోని నాగావ్ జిల్లా ఢింగ్ ప్రాంతంలో చోటు చేసుకుంది. రోడ్డు పక్కన అపస్మారక స్థితిలో పడి ఉన్న బాలికను గుర్తించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. ఆమెను చికిత్స కోసం ఆస్పత్రికి తరలించారు. ఈ అఘాయిత్యానికి పాల్పడిన వ్యక్తులు ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు పోలీసులు.. మరొకరి కోసం గాలిస్తున్నారు.బాలికపై అత్యాచారంపై అసోం వ్యాప్తంగా నిరసనలు వెల్లువెత్తాయి.. నిందితులను అరెస్ట్ చేయాలని డిమాండ్ చేస్తూ అన్ని వర్గాల ప్రజలు శుక్రవారం రోడ్లపైకి వచ్చారు. వ్యాపారస్తులు స్వచ్ఛంగా షాపులు మూసి వేశారు. నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని సామాజిక, రాజకీయ నేతలు డిమాండ్ చేస్తూ నిరసనల్లో పాల్గొన్నారు. బాలికలకు భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు.




# ఎన్నికలు వాయిదా వేయాలని ఈసీని కోరిన హర్యానా బీజేపీ

**చండీగఢ్:** షెడ్యూల్ ప్రకారం అక్టోబర్ 1న జరగాల్సిన హర్యానా అసెంబ్లీ ఎన్నికలను వాయిదా వేయాలని ఎన్నికల సంఘాన్ని రాష్ట్ర బీజేపీ విభాగం కోరింది. సుదీర్ఘ వారంతపు సెలవుల (లాంగ్ వీకెండ్) కారణంగా ఓటింగ్ శాతం తగ్గే అవకాశం ఉన్నందున పోలింగ్ తేదీని వాయిదా వేయాలని విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు ఈసీకి హర్యానా బీజేపీ చీఫ్ మోహన్‌లాల్ బడోలి ఈనెల 22న లేఖ రాశారు. ''28వ తేదీ శనివారం, 29వ తేదీ ఆదివారం వచ్చాయి. అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, ప్రైవేటు సంస్థలకు ఒక వీక్లీ హాలిడే ఉంటుంది. అక్టోబర్ 1న పోలింగ్ రోజు కూడా చట్టప్రకారం అన్ని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు మూతపడతాయి. 2వ తేదీ గాంధీ జయంతి సందర్భంగా నేషనల్ హాలిడే ఉంది. సెప్టెంబర్ 28 నుంచి అక్టోబర్ 2 వరకూ హాలిడేల పొడిగింపు వల్ల ఓటింగ్ శాతం తగ్గేందుకు అవకాశం ఉంది. వీటికి తోడు, హర్యానాలో గణనీయంగా ఓటర్లున్న బిష్ణోయ్ కమ్యూనిటీ వారు రాజస్థాన్‌లోని ముఖమ్ గ్రామంలో జరిగే వార్షిక యాత్రకు వెళ్తుంటారు. ఆ కారణంగా వారు అక్టోబర్ 1న పోలింగ్‌కు హాజరయ్యే అవకాశాలు ఉండకపోవచ్చు. ఈ కారణాలన్నింటినీ పరిగణనలోకి తీసుకుని గరిష్టంగా ఓటింగ్ శాతం జరిగేందుకు వీలుగా మరో తేదీన ఎన్నికలు నిర్వహించాలని కోరుతున్నాం. గతంలో కూడా ఓటింగ్ తేదీలను పండుగల కారణంగా వాయిదా వేసిన సందర్భాలు ఉన్నాయి'' అని ఈసీకి రాసిన లేఖలో బడోలి కోరారు. కాగా, బీజేపీ హర్యానా విభాగం శుక్రవారం పంపిన ఈ-మెయిల్ తమకు అందిందని, ఎన్నికల కమిషన్‌కు దానిని పంపామని రాష్ట్ర ఎన్నికల అధికారి పంకజ్ అగర్వాల్ ధ్రువీకరించారు.



**ఓటమి భయంతోనే: కాంగ్రెస్**

కాగా, ఎన్నికలు వాయిదా కోసం బీజేపీ చెప్పిన కారణాల్లో ఏమాత్రం పసలేదని కాంగ్రెస్ పార్టీ విమర్శించింది. బీజేపీకి ఎన్నికల్లో ఓటమి భయం పట్టుకుందని కాంగ్రెస్ ఎంపీ దీపేందర్ సింగ్ హుడా తెలిపారు. ప్రభుత్వం సాధించినది, ప్రజలకు చెప్పుకునేది ఏదీ లేకపోవడం, 90 టిక్కెట్లకు అభ్యర్థులు కూడా లేకపోవడంతో బీజేపీ కుంటిసాకులు చెబుతోందని, హాలిడేస్ సాకుతో ఎన్నికల వాయిదాకు కుట్ర పన్నుతోందని ఎద్దేవా చేసారు.

## నాగార్జున ఎన్ కన్వెన్షన్ కూల్చివేతపై హైడ్రా కమిషనర్ రంగనాథ్ వివరణ

హైదరాబాద్‌లోని మాదాపూర్‌లో గల ఎన్ కన్వెన్షన్ కూల్చివేతపై హైడ్రా (హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్స్ మానిటరింగ్ అండ్ ప్రొటెక్షన్) కమిషనర్ రంగనాథ్ వివరణ ఇచ్చారు. తుమ్మిడికుంట చెరువులోని అనధికార నిర్మాణాల్లో ఎన్ కన్వెన్షన్ కూడా ఒకటి అన్నారు. ఈ నిర్మాణాన్ని పూర్తిగా నేలమట్టం చేశామన్నారు. తుమ్మిడికుంట ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్‌లలోని అక్రమ నిర్మాణాలను అన్నింటినీ కూల్చివేసినట్లు తెలిపారు. హైడ్రా, జీహెచ్ఎంసీ, టౌన్ ప్లానింగ్, రెవెన్యూ సిబ్బంది కలిసి కూల్చివేసినట్లు వెల్లడించారు. చెరువులోని ఎఫ్‌టీఎల్‌లో ఒక ఎకరా 12 గుంటల్లో... అలాగే బఫర్ జోన్‌లోని 2 ఎకరాల 18 గుంటల్లో ఎన్ కన్వెన్షన్‌ను నిర్మించినట్లు తెలిపారు. ఈ నిర్మాణానికి జీహెచ్ఎంసీ నుంచి ఎలాంటి నిర్మాణ అనుమతులు లేవన్నారు. గతంలో అనుమతుల కోసం ప్రయత్నించినప్పటికీ... అనుమతులు రాలేదన్నారు.

**హైకోర్టు స్టే ఇచ్చిందనేది అవాస్తవం: హైడ్రా**

ఎన్ కన్వెన్షన్ కూల్చివేతపై గతంలో హైకోర్టు స్టే ఇచ్చిందని చెబుతున్నారని, కానీ అలాంటి స్టే ఏదీ లేదని హైడ్రా స్పష్టం చేసింది. స్టే ఇచ్చిందని చెప్పడం పూర్తిగా అవాస్తవమని పేర్కొంది. ఈరోజు మాత్రం కోర్టు స్టే ఇచ్చిందని, కోర్టు తీర్పును పాటిస్తామని తెలిపింది. చెరువులను కబ్జా చేసి నిర్మాణాలు చేపట్టినందునే కూల్చేసినట్లు తెలిపింది. తమ కట్టడాలను క్రమబద్ధీకరించుకోవడానికి ఎన్ కన్వెన్షన్ యాజమాన్యం గతంలో చాలా ప్రయత్నాలు చేసినట్లు వెల్లడించింది. కానీ ఆ విజ్ఞప్తులు తిరస్కరణకు గురయ్యాయని తెలిపింది. తాము చట్ట ప్రకారమే కూల్చివేతలు చేపట్టామని హైడ్రా స్పష్టం చేసింది. ప్రస్తుతం ఎన్ కన్వెన్షన్ జీరోగా మారిందని పేర్కొంది.

## జ్యువెలరీ షాప్‌ను దోచుకున్న సాయుధ దుండగులు..

# కాల్పుల్లో యజమాని మృతి

**జైపూర్:** సాయుధ దుండగులు జ్యువెలరీ షాప్‌ను దోచుకున్నారు. వారు జరిపిన కాల్పుల్లో షాపు యజమాని మరణించాడు. మరో ఇద్దరు వ్యక్తులు తీవ్రంగా గాయపడ్డారు. సీసీటీవీలో రికార్డైన వీడియో క్లిప్స్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. రాజస్థాన్‌లోని భివాడిలో ఈ సంఘటన జరిగింది. ఈ నెల 23న సాయంత్రం ఏడు గంటల సమయంలో ముఖాలకు ముసుగులు ధరించిన ఐదుగురు సాయుధులు కారులో కమలేష్ జ్యువెలర్స్ వద్దకు వచ్చారు. బయట ఉన్న సెక్యూరిటీ గార్డును కర్రతో కొట్టి అతడి వద్ద ఉన్న గన్‌ను లాక్కొన్నారు. కాగా, నగల షాపులోకి ప్రవేశించిన దుండగులు 48 ఏళ్ల యజమాని జై సింగ్‌పై దాడి చేశారు. అతడి కుమారుడు వైభవ్, షోరూమ్ సిబ్బందిని కొట్టి బంధించారు. వెంట తెచ్చిన రెండు బ్యాగుల్లో లక్షల విలువైన బంగారం, వెండి నగలను దోచుకున్నారు. పారిపోయేందుకు ప్రయత్నించగా జై సింగ్ సోదరుడు మధుసూదన్ బయటి నుంచి అడ్డుకునేందుకు ప్రయత్నించాడు. దీంతో దుండగులు పలుమార్లు కాల్పులు జరిపారు. ఈ గందరగోళంలో నగల షోరూమ్ లోపల ఒక బ్యాగ్‌ను వదిలేసిన దుండగులు మరో బ్యాగ్‌తో కారులో హర్యానా వైపు పారిపోయారు. మరోవైపు దుండగుల తుపాకీ కాల్పుల్లో జ్యువెలరీ షాప్ యజమాని జై సింగ్, అతడి సోదరుడు మధుసూదన్, గార్డు తీవ్రంగా గాయపడ్డారు. వారిని హాస్పిటల్‌కు తరలించగా చికిత్స పొందుతూ జై సింగ్ మరణించాడు. మధుసూదన్‌కు భివాడిలో, వెన్నెముకలో బుల్లెట్ దిగిన గార్డును గురుగ్రామ్‌కు తరలించి చికిత్స అందిస్తున్నారు. కాగా, ఈ సంఘటనపై స్థానిక నగల వ్యాపారులు ఆందోళనకు దిగారు. రహదారిని దిగ్బంధించి నిరసన తెలిపారు. నిందితులను ఎన్‌కౌంటర్ చేయాలని డిమాండ్ చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మరోవైపు సీసీటీవీలో రికార్డైన వీడియో క్లిప్స్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి.



## ప్రా. సందీప్ ఘోష్‌పై సీబీఐ కేసు నమోదు

**కోల్‌కతా,** ఆగస్ట్ 24: ఆర్ జీ కర్ మెడికల్ కాలేజీ ఆసుపత్రిలో ఆర్థిక అవకతవకలు భారీగా జరిగినట్లు ఆరోపణలు వెల్లువెత్తాయి. ఈ నేపథ్యంలో ఆ కాలేజీ మాజీ ప్రిన్సిపల్ ప్రొ. సందీప్ ఘోష్‌పై సీబీఐ శనివారం కేసు నమోదు చేసింది. ప్రొ. ఘోష్‌పై కేసు నమోదు చేయాలని కోల్‌కతా హైకోర్టు సింగిల్ బెంచ్ ధర్మాసనం జారీ చేసిన ఆదేశాల మేరకు సీబీఐ ఈ కేసు నమోదు చేసింది. ప్రొ. సందీప్ ఘోష్‌పై ఆరోపణలు వెల్లువెత్తిన నేపథ్యంలో వాటిపై సీబీఐ విచారణ జరపనుంది. దాంతో సిట్ అధికారులు శనివారం ఉదయం కోల్‌కతాలో నిజాం ప్యాలెస్‌లోని సీబీఐ కార్యాలయానికి వెళ్లి.. ప్రొ. ఘోష్‌కు సంబంధించిన అన్ని పత్రాలు అందజేసినట్లు సీబీఐ అధికారిక వర్గాలు వెల్లడించాయి. అలాగే ఈ కేసుకు సంబంధించిన ఎఫ్ఐఆర్ కాపీని అలీపూర్‌లోని చీఫ్ జ్యుడిషియల్ మేజిస్ట్రేట్‌కు అందజేసినట్లు సీబీఐ వివరించింది. ప్రిన్సిపల్ ప్రొ. సందీప్ ఘోష్ హయాంలో ఆర్ జీ కర్ మెడికాల్ కాలేజీలో భారీగా ఆర్థిక అవకతవకలు చోటు చేసుకున్నట్లు ఆరోపణలున్నాయి.

## వైరల్ అవుతున్న పోలీసు డ్యాన్స్

**ముంబాయి :** ఆగష్టు 15 స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా పోలీసులు యూనిఫామ్ లో డ్యాన్స్ చేస్తూ ఆనందంగా కనిపించారు. ఇందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వేదికగా వైరల్గా మారింది. అయితే అప్పుడు వాళ్లకు తెలీదు. ఆనందంగా డ్యాన్స్ చేస్తున్నామని మాత్రమే అనుకున్నారు. వాళ్లు చేసిన తప్పు ఏంటేంటే యూనిఫామ్లో ఉండి డ్యాన్స్ చేయడం. ఈ క్రమంలోనే వారికి ఊహించని షాక్ తగిలింది. ఈ విషయం పై అధికారుల దృష్టికి చేరగా.. మూడు నెలల పాటు వీరిని సస్పెన్షన్ చేశారు. వివరాల్లోకి వెళ్తే? నాగ్పూర్లోని తహసీల్ పోలీస్ స్టేషన్ నుండి ఏఎస్ఐ సంజయ్ పాటంకర్, హెడ్ కానిస్టేబుల్ అబ్దుల్ ఖయ్యూమ్ గని, భాగ్యశ్రీ గిరి, కానిస్టేబుల్ నిర్మలా గాడ్లీలను డ్యాన్స్ చేస్తూ సందడి చేసిన వీడియో ఒకటి ఇంటర్నెట్లో జోరుగా వైరల్ అవుతుంది. ఆగస్టు 15న స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల తర్వాత అధికారులు ప్రముఖ బాలీవుడ్ పాట అయిన 'ఖైకే పాన్ బనారస్వాలా' కి డ్యాన్స్ చేశారు. ఇదంతా సదరు పోలీసు సిబ్బంది వీడియో తీశారు. ఈ వీడియోను సోషల్ మీడియాలో అప్ లోడ్ చేయగా.. మిశ్రమ స్పందన వచ్చింది. కొందరు అధికారులు ఒకే అన్నారు.మరికొందరు నాట్ ఒకే అన్నారు.చివరకు వీడియో ఉన్నతాధికారుల దృష్టికి చేరింది. దీంతో వీరిపై చర్యలు తీసుకున్నారు. డ్యాన్స్ చేసిన నలుగురిని సస్పెండ్ చేస్తూ.. జోన్-3 ఇన్ఛార్జ్ డీసీపీ రాహుల్ మద్నే ఆదేశించారు. యూనిఫామ్కి ఒక రెస్పెక్ట్ ఇవ్వాలని.. పదే పదే డ్యాన్సులు చేస్తూ పోలీసుల పరువు తీయొద్దని వార్నింగ్ ఇచ్చారు. కాగా ప్రస్తుతం ఈ విషయం వైరల్గా మారింది.

## కోర్టులో కన్నీళ్లు పెట్టుకున్న సంజయ్ రాయ్

**కోల్ కత్తా :** కోల్‌కతా కేసు నిందితుడు సంజయ్ రాయ్ కోర్టులో కన్నీళ్లు పెట్టుకున్నాడు. తనకేమీ తెలియదని, అమాయకుడినని జడ్జ్ ముందు ఏడ్చాడు. 14 రోజులు జ్యుడీషియల్ కస్టడీకి కోర్టు అనుమతినిచ్చే ముందు ఇలా ఎమోషనల్ అయ్యాడు సంజయ్ రాయ్. ఇప్పటికే లై డిటెక్టర్ టెస్ట్ చేసేందుకు కోర్టు అంగీకరించింది. ఈ మేరకు అధికారులు అన్ని ఏర్పాట్లు చేసుకుంటున్నారు. అయితే...ఇప్పుడు ఉన్నట్టుండి నిందితుడు కన్నీళ్లు పెట్టుకోవడం కీలకంగా మారింది. పైగా తనను ఎవరో ఇరికించారని చెప్పి కన్నీళ్లు పెట్టుకున్నట్టు టైమ్స్ ఆఫ్ ఇండియా రిపోర్ట్ చేసింది. లై డిటెక్టర్ టెస్ట్ తరవాత తాను నిర్దోషి అని అందరికీ తెలుస్తుందని అన్నాడు. లై డిటెక్టర్ టెస్ట్‌కి సిద్ధంగానే ఉన్నానని చెప్పాడు. "నేనే నేరమూ చేయలేదు. నన్ను కావాలనే ఇందులో ఇరికించారు. నేను నిర్దోషిని. ఈ లై డిటెక్టర్ టెస్ట్ తరవాతే ఇదే తేలుతుందన్న నమ్మకముంది"

– సంజయ్ రాయ్, నిందితుడు

అంతకు ముందు సంజయ్ రాయ్ లాయర్ కబితా సర్కార్ అతనికి పాలిగ్రాఫ్ టెస్ట్ గురించి అంతా వివరించారు. కోర్టులో జడ్జ్ అడిగిన సమయంలో తాను ఈ పరీక్షకు సిద్ధంగానే ఉన్నానని, తాను నిర్దోషినని రుజువవుతుందని అన్నాడు. అయితే..అంతకు ముందు సీబీఐతో పాటు సిట్ అధికారులు సంజయ్ రాయ్‌ని విచారించారు. ఆ సమయంలో నేరాన్ని అంగీకరించాడు. ఆ రోజు తాను ఏం చేశాడో పూసగుచ్చినట్టుగా అంతా వివరించాడు. పైగా సీసీ కెమెరాలో సంజయ్ రాయ్ కనిపించడం, అక్కడే అతని బ్లూటూత్ డివైజ్ దొరకడం లాంటి ఆధారాలు మరింత బలం చేకూర్చాయి. కానీ ఇప్పుడు ఉన్నట్టుండి నిందితుడు తానేమీ చేయలేదని కన్నీళ్లు పెట్టుకున్నాడు.

## మైనారిటీలను లక్ష్యంగా చేసుకోవడం, బుల్డోజర్లను ఉపయోగించడం ఆందోళనకరం



**న్యూఢిల్లీ:** మైనారిటీలను బీజేపీ లక్ష్యంగా చేసుకుంటోందని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే విమర్శించారు. వారిలో భయాన్ని కలిగించడానికి బుల్డోజర్లను ఉపయోగిస్తున్నారని ఆయన ఆరోపించారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో మైనారిటీల ఇళ్లపై బుల్డోజర్ చర్యను ఖర్గే ఖండించారు. శనివారం ఈ మేరకు సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. 'ఒకరి ఇంటిని కూల్చివేయడం. వారి కుటుంబాన్ని నిరాశ్రయులను చేయడం అమానవీయం, అన్యాయం. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో మైనారిటీలపై పదే పదే దాడులు జరుగడం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. రూల్ ఆఫ్ లా ప్రకారం పరిపాలించే సమాజంలో ఇలాంటి చర్యలకు చోటు లేదు' అని ఎక్స్‌లో పేర్కొన్నారు. కాగా, సహజ న్యాయాన్ని అరాచకం భర్తీ చేయదని మల్లికార్జున్ ఖర్గే విమర్శించారు. నేరస్తులను కోర్టుల ద్వారా శిక్షించాలని, రాష్ట్రాల బలవంతం ప్రకారం కాదని అన్నారు. బీజేపీ రాష్ట్ర ప్రభుత్వాలు రాజ్యాంగాన్ని నిర్మొహమాటంగా విస్మరిస్తున్నాయని మండిపడ్డారు. 'పౌరులలో భయాన్ని కలిగించడానికి బుల్డోజింగ్‌ను ఉపయోగించడాన్ని కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుంది. అరాచకం సహజ న్యాయాన్ని భర్తీ చేయదు. నేరాలపై కోర్టులు తీర్పులిస్తాయి. ప్రభుత్వం ప్రాయోజిత బలవంతం ద్వారా కాదు' అని ఆ పోస్ట్‌లో పేర్కొన్నారు. భోపాల్‌లో పోలీసు అధికారులను లక్ష్యంగా చేసుకుని రాళ్లదాడికి పాల్పడిన ఘటనలో ప్రధాన నిందితుడైన కాంగ్రెస్ నేత హాజీ షెహజాద్ అలీకి చెందిన బంగ్లాను అధికారులు ఇటీవల కూల్చేశారు. ఈ నేపథ్యంలో మల్లికార్జున్ ఖర్గే ఈ మేరకు స్పందించారు.

## ఢిల్లీకి వచ్చిన ప్రధాని మోదీ



ప్రధాని నరేంద్ర మోదీ పోలాండ్ ఉక్రెయిన్ దేశాల పర్యటనలు ముగించుకుని స్వదేశానికి చేరుకున్నారు. శనివారం ఢిల్లీలోని పాలం విమానాశ్రయానికి ప్రధాని చేరుకున్నారు. పోలెండ్ పర్యటనలో భాగంగా.. ఇండియా, పోలాండ్ మధ్య 70 ఏళ్ల దౌత్య సంబంధాలకు బలం చేకూరుస్తూ పోలాండ్‌లో ప్రధాని పర్యటించారు. గత 45 ఏళ్లలో పోలాండ్‌లో పర్యటించిన భారత ప్రధాని మోదీయే కావడం విశేషం. ఈ పర్యటనలో భాగంగా డోబ్రో మహరాజ్ మెమోరియల్, కొల్హాపూర్ మెమోరియల్, మోంటే కాస్సినో యుద్ధ స్మారకం సహా పలు మెమోరియల్స్‌ను మోదీ సందర్శించి నివాళులర్పించారు. భారత సంతతి ప్రజలను కలుసుకుని భారతదేశ ప్రగతి, వసుధైక కుటుంబం ఫిలాసఫీపై చర్చించారు. పోలిష్ ప్రధాని డోనాల్డ్ టస్క్‌ను కలుసుకుని, ఇండియా-పోలండ్ మధ్య వ్యూహాత్మక సంబంధాలను మరింత పటిష్టం చేయాలని నిర్ణయించారు. వివిధ రంగాల్లో పరస్పర సహకారంపై చర్చించారు. పోలండ్ అధ్యక్షుడు ఆండ్రెజ్ డుడాతో సమావేశమయ్యారు. పోలెండ్ కబడ్డీ ఫెడరేషన్ సభ్యులు, ఐడియాలజిస్టులను కలుసుకుని సాంస్కృతిక సంబంధాల మెరుగుపై మాట్లాడారు. పోలాండ్‌లో భారత క్రీడలను ప్రమోట్ చేసే అంశాలపై చర్చించారు. ఉక్రెయిన్ పర్యటనలో భాగంగా 1992లో దౌత్య సంబంధాలు మొదలైనప్పటి నుంచి ఆ దేశంలో పర్యటించిన తొలి ప్రధానిగా మోదీ నిలిచారు. ఆగస్టు 23న కీవ్‌లో అడుగుపెట్టిన మోదీ.. అక్కడి 'ఒయాసిస్ ఆఫ్ పీస్' పార్క్‌లో మహాత్మాగాంధీ విగ్రహానికి నివాళులు అర్పించారు. రష్యాతో యుద్ధంలో ప్రాణాలు కోల్పోయిన చిన్నారులకు జెలెన్‌స్కీతో కలిసి నివాళులు అర్పించారు. బాధితులకు నివాళిగా ఒక ఆటబొమ్మను ఉంచి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం ద్వైపాక్షిక సమావేశంలో మోదీ, జెలెన్‌స్కీ పాల్గొన్నారు. పలు ఒప్పందాలపై ఇరుదేశాలు సంతకాలు చేశాయి. వ్యవసాయ, మెడికల్ ప్రోడక్ట్ రెగ్యులేషన్, హ్యూమనిటేరియన్ అసిస్టెన్స్, సాంస్కృతిక మార్పిడి తదితర రంగాల్లో సహకరించుకోవాలని నిర్ణయించారు. ఉక్రెయిన్ వైద్య అవసరాలకు మద్దతుగా %దీఎ×ూఎవీ% క్యూబ్స్ (మెడికల్ కిట్స్) ను జెలెన్‌స్కీకి అందజేశారు. కీవ్‌లో స్కూల్ ఆఫ్ ఓరియంటల్ స్టడీస్‌లో హిందీ నేర్చుకుంటున్న ఉక్రెయిన్ విద్యార్థులను కలుసుకుని వారితో సంభాషించారు. ఉక్రెయిన్ ప్రజలకు భారతీయ సంస్కృతిని చేరువ చేసే ప్రయత్నాలను అభినందించారు. ఉక్రెయిన్-రష్యా సమస్యలపై పరస్పరం చర్చించుకుని సమస్యలు పరిష్కరించుకోవాలని, ఇందుకు ఎలాంటి సహకారం అందించేందుకైనా భారత్ సిద్ధంగా ఉందని జెలెన్‌స్కీతో జరిపిన సంభాషణల్లో మోదీ భరోసా ఇచ్చారు.

# మళ్లీ హీటెక్కిన రుణమాఫీ పాలిటిక్స్

-మొదటిపేజీ తరువాయి

కాంగ్రెస్, కాలేదని బీఆర్ఎస్ నేతలు సవాళ్లు ప్రతి సవాలు విసురుకుంటున్నారు. 49వేల కోట్ల వ్యవసాయ రుణాలు ఉన్నాయని, డిసెంబర్ నెలలో చెప్పిన రేవంత్ సర్కార్.. కడుపు కట్టుకుంటే చాలు ఒక్క ఏడాదిలో 40వేల కోట్ల రుణమాఫీ చేస్తానని జనవరి ప్రకటించింది. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ నేతలు.. కేబినెట్‌లో నిర్ణయించిన 31వేల కోట్లు రుణమాఫీ చేస్తామని దేవుళ్ల మీద ఒట్లు పెట్టారు. బడ్జెట్ కేటాయింపుల్లో 26వేల కోట్లకు కుదించారని బీఆర్ఎస్ విమర్శిస్తోంది. ఆగస్టు15 నాడు రుణమాఫీ పూర్తయిందని, 17వేల కోట్లను మాఫీ చేశామని రేవంత్ ప్రభుత్వం ప్రకటించింది. దీనిపై బిఆర్ఎస్ నేతలు ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో మండిపడుతున్నారు.తాజాగా యాదాద్రి ఆలయ కేంద్రంగా రాష్ట్ర రాజకీయాలు ఒక్కసారిగా వేడెక్కాయి. లక్ష్మీ నరసింహ స్వామి సాక్షిగా అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ ల మధ్య రుణమాఫీ వివాదం ముదురుతోంది. రుణమాఫీ చేస్తానని సీఎం రేవంత్‌రెడ్డి యాదాద్రి లక్ష్మీ నరసింహ స్వామి సాక్షిగా ప్రమాణం చేసి మాట తప్పారని బీఆర్ఎస్ నేతలు ఆరోపిస్తున్నారు. రుణమాఫీ పేరుతో సీఎం రేవంత్ రెడ్డి ప్రజల్ని మోసం చేశారని మండిపడుతున్నారు. దేవుళ్లపై ఒట్టు పెట్టి మాట తప్పారని, ప్రజలకు ఆ పాపం చుట్టుకోకుండా మాజీ మంత్రి హరీష్‌రావు ఆలయాల యాత్ర చేపట్టారు. ఇందులో భాగంగా యాదాద్రి ఆలయానికి ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, అనుచరులతో కలిసి హరీష్ రావు వచ్చారు. ఆలయ తూర్పు రాజగోపురం ఎదుట మాడవీధుల్లో ఓ పూజారితో పాప పరిహార సంకల్ప ప్రమాణం చేశారు. తర్వాత ఆలయంలోకి వెళ్లి స్వామి వారిని దర్శించుకున్నారు.రుణమాఫీ చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని హరీష్ రావు ఆరోపించారు. రాష్ట్రానికి కీడు లేకుండా చేయాలని పూజలు చేశామని చెప్పారు. "స్వామీ? ఈ పాపాత్ముడైన ముఖ్యమంత్రిని క్షమించు, తెలంగాణ ప్రజలపై దయ ఉంచు" అని వేడుకున్నాని అన్నారు. సీఎం రేవంత్ రైతులను మోసం చేయడమే కాదు.. దైవ ద్రోహానికి కూడా పాల్పడ్డాడని హరీష్ మండిపడ్డారు. పాప పరిహారం కోసం ఆలయాల యాత్ర చేపడుతున్నట్లు తెలిపారు. ప్రతి రైతుకు రుణమాఫీ జరిగే వరకు తమ పోరాటం ఆగదని హరీష్ రావు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఆలయాన్ని నీటితో శుద్ధి చేసిన కాంగ్రెస్ నేతలు..యాదాద్రి ఆలయంలో బీఆర్ఎస్ నేతలు పాప పరిహార సంకల్ప ప్రమాణం చేయడం వివాదంగా మారింది. ఆలయ తూర్పు రాజగోపురం మాడవీధుల్లో హరీష్ రావు.. పాప పరిహార సంకల్ప ప్రమాణం చేసిన ప్రాంతం, ఆలయ పరిసరాలను ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, కాంగ్రెస్ నేతలు నీటితో శుద్ధి చేశారు. బీఆర్ఎస్ నేతలు పరిహార సంకల్పం చేసి కొండను అపవిత్రం చేశారని.. మాడ వీధుల్లో చీపుర్లు పట్టి ఊడ్చి నీటితో శుద్ధి చేశారు. యాదాద్రి కొండపై బీఆర్ఎస్ నేతలు పాప పరిహార సంకల్పం చేయడం, కాంగ్రెస్ నేతలు నీటితో శుద్ధి చేయడంతో ఒక్కసారిగా రాజకీయాలు వేడెక్కాయి.బీఆర్ఎస్ నేతలు యాదగిరిగుట్ట ఆలయాన్ని అపవిత్రం చేశారని, దేవుడి సన్నిధిలో రాజకీయాలు మాట్లాడి హరీష్ రావు ఆలయానికి మైల పట్టించాడని కాంగ్రెస్ నేతలు మండి పడుతున్నారు. పదేళ్లు అధికారంలో ఉండి రైతులను పట్టించుకోని బీఆర్ఎస్.. కాంగ్రెస్ ప్రభుత్వం రుణమాఫీ చేస్తుంటే ఓర్వలేకపోతున్నారని విమర్శిస్తున్నారు. తెలంగాణలోనే పుణ్యక్షేత్రమైన యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి క్షేత్రంలో.. రాజకీయాలు చేస్తే సహించం. భక్తుల మనోభావాలతో ఆడుకుంటే ఊరుకునే ప్రసక్తే లేదు.." అని ప్రభుత్వ విప్ "బీర్ల ఐలయ్య బిఆర్ఎస్ నేతలు హెచ్చరించారు.మాజీ మంత్రి హరీష్ రావు ఆలయ మాడ వీధుల్లో పాప పరిహార సంకల్ప ప్రమాణం చేయడంపై ఆలయ అధికారులు అభ్యంతరం వ్యక్తం చేశారు. ప్రైవేటు వ్యక్తులతో మాడవీధుల్లో పూజలు చేయడంపై దేవస్థానం అధికారులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. అనుమతి లేని ప్రదేశంలో బిఆర్ఎస్ నేతలు బయటి పూజారులతో మాడవీధుల్లో పూజలు చేశారంటూ అధికారులు ఫిర్యాదులో పేర్కొన్నారు.సెక్షన్ 7 రిలీజియస్ యాక్ట్ 1988 ప్రకారం చర్యలు తీసుకోవాలంటూ స్టేషన్ హౌస్ ఆఫీసర్ కు ఆలయ ఈవో ఫిర్యాదు చేశారు. దీంతో యాదగిరిగుట్ట పోలీసులు హరీష్ రావు తోపాటు ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్, మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత, గుర్తుతెలియని పూజారితోపాటు మరో నలుగురిపై యాదగిరిగుట్ట పోలీసులు కేసులు నమోదు చేశారు. భక్తుల మనోభావాలను దెబ్బతీసే విధంగా వ్యవహరించారని ఆలయ అధికారులు చెబుతున్నారు. ఇలాంటి చర్యల వల్ల ఆలయ పవిత్రతకు భంగం కలుగుతుందని ఆలయ ఈవో భాస్కరరావు చెబుతున్నారు.రుణమాఫీ వివాదంతో యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహ స్వామి సన్నిధిలో అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ నేతలు పరస్పరం పోలీసులకు ఫిర్యాదు చేసుకున్నారు.

# ఆర్టీసీకి రికార్డు స్థాయిలో 14 .90 కోట్ల ఆదాయం

**హైదరాబాద్ :** ఆర్టీసీ కళా భవన్ లో తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఉత్తమ ఉద్యోగులకు ప్రగతి చక్రం పురస్కారాల ప్రదానోత్సవం జరిగింది. ముఖ్య అతిథిగా రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ హజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఆర్టిసి ఎండీ సజ్జనార్,ఇతర ఆర్టిసి ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఇటీవల మరణించిన ఆర్టిసి డ్రైవర్ మెరుగు సంపత్ కుటుంబానికి కోటి రూపాయలు ప్రమాద భీమ చెక్కును అందజేసారు మంత్రి పొన్నం ప్రభాకర్. ఉత్తమ ఉద్యోగులకు ప్రగతి చక్రం పురస్కారాలను ప్రదానం చేసారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ తెలంగాణ ఆర్టిసిలో ప్రగతి చక్రం అవార్డ్స్ పొందుతున్న ఉద్యోగులకు శుభాకాంక్షలు. ఒక మాతృమూర్తి జన్మనిచ్చిన సమయంలో వచ్చే పురిటి నొప్పుల మాదిరి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత ప్రజా పాలన వచ్చిన తరువాత ఆర్టిసి పరిస్థితి అలాంటిది. ఆర్టిసి లో గత 10 సంవత్సరాలు ఒక్క బస్సు కొనలేక ఉద్యోగాలు నియామకాలు లేక..15 సంవత్సరాలు దాటిన బస్సులు స్క్రాప్ కి పోతున్న సమయంలో వయస్సు దాటిన వాళ్ళు రిటైర్మెంట్ కి పోతుంటే పని భారం పెరిగి అనేక రకాలు గా సమస్యలు ఎదుర్కుంటున్న సమయంలో ఎండీ వచ్చారు. ఆయన కొంత సంస్కరణలు తెచ్చారు. డిసెంబర్ 9 న మహా లక్ష్మి పథకం ద్వారా తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థకి అదృష్ట లక్ష్మి వచ్చింది.కొత్త బస్సులు కొంటున్నం ,3035 ఉద్యోగాలు నియామకాలు చేపడుతున్నాం.. రాబోయే 5 సంవత్సరాల కాలం ముందస్తుగా దృష్టిలో పెట్టుకొని మరిన్ని కొత్త బస్సులు, రెండోసారి ఉద్యోగ నియామకాలు చేపట్టేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి. క్షేత్రస్థాయిలో విజయవంతం కావడానికి కృషి చేసిన మీకు ప్రభుత్వం పక్షాన ధన్యవాదాలు చెబుతున్న.




ఆర్టిసి మంత్రిగా మీ అందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలని అన్నారు. ప్రభుత్వం తరుపున ఆర్థిక పరమైన అంశాలు ఉన్నపటికీ కార్మికుల సంక్షేమం కోసం క్షేత్రస్థాయి నుండి ఆలోచిస్తున్నమని అన్నారు. మీ బాండ్స్ 80 కోట్ల పెమెంట్స్ జరిగాయి.. 200 కోట్లు చెల్లించాల్సి ఉంది. దానికి నిధులు తీసుకొచ్చే అది చెల్లించే బాధ్యత మాది. మొన్న రాఖి పండగ రోజు మీ అందరి కృషితో ప్రభుత్వ సహకారంతో ఆర్టీసీలో ఇంత మంది ప్రయాణం చేశారు అని గర్వంగా చెప్పుకున్నాం. 17 కోట్ల విలువ చేసే మంది మహిళలు ప్రయాణం చేశారు..రికార్డు స్థాయిలో 14 .90 కోట్ల ఆదాయం వచ్చింది. రికార్డు స్థాయిలో 64 లక్షల మంది ప్రయాణం చేశారు. ఇదంతా మీ అందరి కృషితోనే జరిగింది. రవాణా వ్యవస్థలో ఆర్టీసి లేకపోతే పెద ప్రజలకు గమ్యాలకు చేరడానికి ఎన్నో ఇబ్బందులు వస్తాయి. ఆర్టీసీకి మీరు గుండె కాయ లాంటివారు. ఆర్టిసి పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆర్థిక మంత్రి ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క ఎప్పటికప్పుడు నాతో సంప్రదిస్తూ సమీక్షిస్తున్నారు.. దానికి సానుకూలంగా స్పందిస్తున్నారు. ఆర్టిసి ముందుకు పోవడానికి సహకరిస్తున్నారు. ఆర్టిసి మన అందరి సంస్థ..ప్రజల సంస్థ. ప్రభుత్వం వెన్నెముక లో సహకరిస్తుంది. ప్రజాస్వామ్యం లో మంచి చెడు రెండు స్వీకరించాల్సి ఉంటుంది. పని ఒత్తిడి పెరిగి ఉండవచ్చు... ప్రయాణికులు వస్తున్నారు కాబట్టే మన పని ఒత్తిడి పెరిగింది. ప్రయాణికులపై జవాబు దారి లేకుండా వ్యవహరించవద్దు.. అందరితో మంచిగా ఉండాలి. ప్రయాణికులు మన బస్సుల్లో ప్రయాణం చేస్తున్నారు కాబట్టి మన కార్యక్రమాలు జరుగుతున్నాయి. వారి పట్ల మరింత క్రమశిక్షణ గా ఉండాలి. ఆర్టిసి లో రాజకీయ జోక్యం ఉండదని అన్నారు.

మీకు ఏ సమస్య ఉన్నా మా దృష్టికి తీసుకురండి. ఆర్టిసి పట్ల సానుకూలంగా ఉండేలా చేస్తాం. 259 రోజుల్లో 81 కోట్ల మంది మహిళలు ఉచితంగా ప్రయాణం చేశారు. ఆర్టిసి కష్టాల నుండి బయటకు వస్తుంటే చిన్న చిన్న సమస్యలు ఉంటాయి. యాజమాన్యం నుండి నిర్లక్ష్యం లేదు.గత 10 సంవత్సరాల్లో ఆర్థికంగా ఎలాంటి సమస్యలు ఎదుర్కున్నమో మనకి తెలుసు. ఆర్టిసి ఉద్యోగుల పిల్లలకు డిపో ల వారీగా పదవ తరగతి, ఇంటర్మీడియట్ ఇన్నోవేషన్ క్రియేట్ చేయాలి. మంచి ఇన్నోవేట్ చేసిన వారిని అవార్డులతో ప్రోత్సహించాలి. వారికి అవార్డు తీసుకునే విధంగా ప్రోత్సాహం కల్పించాలి. ఆరోగ్య రీత్యా వారికి అన్ని చర్యలు తీసుకుంటున్నాం.

రాష్ట్రంలో అన్ని ప్రభుత్వ రంగ ఉద్యోగులకు వర్తించేలా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకుపోతా. కారుణ్య నియామకాలు అన్నీ విధాలుగా బాగుండాలి. అందరూ అవార్డు పొందేలా మరింత ముందుకు పోవాలని అన్నారు.

# ఐ ప్యాక్ స్థానంలో సునీల్ కనుగోలు



**హైదరాబాద్ :** వైసీపీకి ఐ ప్యాక్ టీం సేవలందిస్తోందా? లేకుంటే ప్యాకప్ చెప్పేశారా? ఇప్పుడు పొలిటికల్ సర్కిల్లో ఇదే ఆసక్తికర అంశం. 2014లో వైసిపి ప్రతిపక్షానికి పరిమితం అయింది.67 స్థానాలతో పటిష్ట పరిస్థితుల్లోనే ఉండేది.ఈ నేపథ్యంలో ప్రశాంత్ కిషోర్ నేతృత్వంలోని ఐ ప్యాక్ టీం సేవలను వినియోగించుకోవడం ప్రారంభించారు జగన్. టిడిపి ప్రభుత్వ హయాంలో ప్రశాంత్ కిషోర్ విశేష సేవలు అందించారు. నాటి ప్రభుత్వం పై వ్యతిరేకత పెంచడంలో సక్సెస్ అయ్యారు. ప్రజలను కుల మత వర్గాలుగా విభజించి జగన్ వైపు టర్న్ అయ్యేలా చేశారు.2019 ఎన్నికల్లో జగన్ విజయం సాధించడం వెనుక ప్రశాంత్ కిషోర్ పాత్ర ఉంది.అయితే అధికారంలోకి వచ్చిన తర్వాత వైసీపీకి దూరమయ్యారు ప్రశాంత్ కిషోర్. బీహార్లో సొంత పార్టీ ఏర్పాటు చేసుకున్నారు.ఈ ఎన్నికల్లో మాత్రం తెలుగుదేశం కూటమికి సహకారం అందించారు పీకే. ఎన్నికల్లో జగన్ కు దారుణ ఓటమి తప్పదని కూడా ముందుగానే జోశ్యం చెప్పారు. పరిస్థితి అలానే మారింది. జగన్ కు దారుణ పరాజయం ఎదురయింది.ప్రశాంత్ కిషోర్ వెళ్ళిపోయిన తర్వాత ఆయన సమకాలీకుడు రుషిరాజ్ సింగ్ నేతృత్వంలో ఐ ప్యాక్ టీం సేవలందించడం ప్రారంభించింది. గత ఐదేళ్లుగా వైసీపీకి రాజకీయ వ్యూహకర్త బృందంగా పనిచేసింది. కానీ ఓటమి ఎదురైంది. దీంతో ఐప్యాక్ టీంకు జగన్ ప్యాకప్ చేసినట్లు ప్రచారం జరిగింది. ఓటమి తర్వాత ఐ ప్యాక్ టీం ఎక్కడ కనిపించడం లేదు. వారి కార్యాలయం సైతం ఖాళీ అయినట్లు తెలుస్తోంది.ఇప్పుడు పార్టీ ప్రక్షాళన పై జగన్ దృష్టి పెట్టారు. నమ్మకమైన నేతలకు కీలక పదవులు కట్టబెట్టారు. అందులో భాగంగానే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, గడికోట శ్రీకాంత్ రెడ్డి లకు ప్రధాన కార్యదర్శి పదవులు అప్పగించారు. వారి ద్వారా పార్టీని నడపాలని ఒక నిర్ణయానికి వచ్చారు. ఈ నేపథ్యంలో ఐ ప్యాక్ టీం ఉందా? లేదా? అన్న అనుమానం కలుగుతోంది. అయితే ఐప్యాక్ టీమ్ ను వదిలించుకున్నారని.. కొత్త టీం ను ఏర్పాటు చేసుకునే పనిలో పడ్డారని ప్రచారం సాగుతోంది.జగన్ మదిలో సునీల్ కొనుగోలు ఉన్నారని ప్రారంభమైంది. ప్రస్తుతం దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీకి సునీల్ కొనుగోలు సేవలు అందిస్తున్నారు. ఈయన సైతం ప్రశాంత్ కిషోర్ కు సమకాలీకుడు. కర్ణాటక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి సేవలు అందించారు. అధికారంలోకి తీసుకు రాగలిగారు. తెలంగాణలో సైతం మూడో స్థానంలో ఉన్న కాంగ్రెస్ పార్టీని అధికారంలో తీసుకురావడంలో వ్యూహకర్త సునీల్ కొనుగోలు పాత్ర ఉంది. ఇప్పుడు ఆయనకు భారీగా ఆఫర్ చేసి.. వ్యూహకర్తగా తేవాలని జగన్ ప్రయత్నిస్తున్నట్లు సమాచారం. అయితే కాంగ్రెస్ పార్టీకి ఎక్కువగా సేవలు అందిస్తున్న సునీల్ కొనుగోలు అందుకు అంగీకరిస్తారా? లేదా? చూడాలి.

## రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి ఏం చేస్తున్నట్టు



-మొదటిపేజీ తరువాయి

తెలిపారు. కాంగ్రెస్ పాలన పుణ్యమా అని మళ్లీ.. "నేను రాను బిడ్డ సర్కారు దవాఖానానకు" అనే రోజులు పునరావృతం అయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు.

రాష్ట్రంలో వైద్య ఆరోగ్య శాఖ నిర్లక్ష్యం పేద ప్రజలకు శాపంగా మారిందని హరీశ్‌రావు అన్నారు. బీ ఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో హాస్పటల్స్ ఘనతను చాటేలా వార్తలు వస్తే, కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ఆసుపత్రుల అధ్వాన్న పరిస్థితుల గురించి రోజూ వార్తలు వస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. "పడకేసిన ప్రజారోగ్యం, రోగుల మందులు ఎలుకల పాలు, కుర్చీలోనే గర్భిణీ డెలివరీ, ఒకే బెడ్ పై ముగ్గురికి ట్రీట్మెంట్" ఇవన్నీ ఈ ఒక్క రోజు పత్రికల్లో వైద్య ఆరోగ్యశాఖపై నిర్వాకంపై వచ్చిన వార్తా కథనాలు అని ప్రస్తావించారు. ప్రజారోగ్య సంరక్షణ పట్ల కాంగ్రెస్ ప్రభుత్వా నిర్లక్ష్య వైఖరికి ఇది నిదర్శనమని తెలిపారు. వానాకాలం వస్తున్నప్పటికీ ముందస్తు చర్యలు తీసుకోకపోవడం ఆస్పత్రుల సన్నద్ధతపై సమీక్షలు నిర్వహించకపోవడం పారిశుధ్యాన్ని పట్టించుకోకపోవడం వల్ల మలేరియా, డెంగీ లాంటి సీజనల్ రోగాలు విజృంభిస్తున్నాయని హరీశ్‌రావు అన్నారు. పల్లె, పట్టణం అని తేడా లేకుండా వైరల్ ఫీవర్లతో ప్రతి ఇద్దరిలో ఒకరు బాధపడుతున్నారని.. ఆస్పత్రుల్లో పడకలు దొరకని పరిస్థితి ఏర్పడిందని అన్నారు. గడచిన నెలన్నర కాలంలో 5246 డెంగీ కేసులు నమోదయ్యాయని తెలిపారు. గత సంవత్సరంతో పోలిస్తే 36% డెంగీ కేసులు అధికంగా నమోదయ్యాయని అధికారిక లెక్కలు తెలుపుతున్నాయని అన్నారు. జ్వరాలతో ప్రజలు ప్రాణాలు కోల్పోయే పరిస్థితి వచ్చిందంటే రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి ఏం చేస్తున్నట్టు? అని మండిపడ్డారు. మార్పు కావాలంటే కాంగ్రెస్ రావాలని ఊదరగొట్టిన కాంగ్రెస్ పార్టీ ఇపుడు ఏమని సమాధానం చెబుతుందని నిలదీశారు. మీకు రాజకీయాలపై ఉన్న శ్రద్ధ ప్రజారోగ్యంపై లేకపోవడం శోచనీయమని విమర్శించారు. ప్రభుత్వ నిర్లక్ష్యం ఎంతోమంది కుటుంబాల్లో అంతులేని దుఃఖాన్ని మిగిలించిందని అన్నారు. ఈ మరణాలు ముమ్మాటికీ ప్రభుత్వ హత్యలే అని స్పష్టం చేశారు. దీనికి కాంగ్రెస్ ప్రభుత్వం బాధ్యత వహించాలని అన్నారు. మరణించిన వారికి 10 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం మొద్దు నిద్ర వీడాలంటే ఇంకా ఎన్ని ప్రాణాలు కోల్పోవాల్సి వస్తుందని ప్రజలు ఆందోళన చెందుతున్నారని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వెంటనే వైద్య ఆరోగ్యశాఖపై అత్యవసర సమీక్ష నిర్వహించాలని, ప్రజా ఆరోగ్యాన్ని కాపాడాలని డిమాండ్ చేశారు.

## తెలంగాణ పర్యాటక అభివృద్ధికి చేయూత నివ్వండి

-మొదటిపేజీ తరువాయి

వివరించారు. దీనిపై కేంద్రమంత్రి షకావత్ సానుకూలంగా స్పందించారు. తెలంగాణ టూరిజం అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తామని చెప్పారు. అనంతరం మంత్రి జూపల్లి మీడియాతో మాట్లాడుతూ... తెలంగాణ పర్యాటకాన్ని అభివృద్ధి చేసేందుకు అన్ని రకాల మార్గాలను అన్వేషిస్తున్నామని, ప్రత్యేక ప్రణాళికతో ముందుకు వెళ్లుతున్నామని అన్నారు. ఎకో, వాటర్ బాడీస్, టెంపుల్, హెల్త్ అండ్ వెల్నెస్ టూరిజంకు తెలంగాణ అనుకూలంగా ఉందని, దీన్ని దృష్టిలో ఉంచుకుని వార్షిక బడ్జెట్ లో రాష్ట్ర ప్రభుత్వం నిధులు కేటాయించిందని చెప్పారు. తెలంగాణ పర్యాటక అభివృద్ధికి.. కేంద్ర ప్రభుత్వ సహకారం కూడా అవసరమని, నిధులు కేటాయించాలని గజేంద్ర సింగ్ షెకావత్ ను కోరినట్లు మంత్రి తెలిపారు. సీయం రేవంత్ రెడ్డి నేతృత్వంలో నూతన పర్యాటక విధానం తీసుకువచ్చి... తెలంగాణను దేశంలోనే మొదటి స్థానంలో నిలిపేందుకు కృషి చేస్తున్నామని పేర్కొన్నారు.

## ఆశల పల్లకిలో పల్లె పోరు!

-మొదటిపేజీ తరువాయి

వార్డుల వారీగా పర్యవేక్షించనున్నారు. కాగా 2024 జనవరి 1 నాటికి 18 ఏళ్లు నిండిన వారందరూ ఓటరుగా నమోదు చేసుకునే అవకాశం ఉంది.

**ఓటర్ల జాబితా తయారీ షెడ్యూల్.**

వార్డుల వారీగా ఫొటోలతో కూడిన ఓటరు జాబితా సిద్ధం చేసి జిల్లాల్లోని అన్ని గ్రామ పంచాయతీలు, మండల పరిషత్ కార్యాలయాల్లో ప్రదర్శన. వచ్చే నెల 9, 10 తేదీల్లో రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా, మండల స్థాయి సమావేశాలు నిర్వహించి, వారి సూచనలు, సలహాల స్వీకరణతో పాటు ప్రకటించిన ఓటరు జాబితాల అందజేత. వార్డులు, గ్రామాల వారీగా సిద్ధం చేసిన జాబితాలపై సెప్టెంబరు 7 నుంచి 13 వరకు అభ్యంతరాల స్వీకరణ. వచ్చిన అభ్యంతరాలను జిల్లా పంచాయతీ అధికారి 19వ తేదీన పరిష్కరించాలి. జిల్లాలోని అన్ని వార్డులు, గ్రామ పంచాయతీల్లో సిద్ధమైన ఓటర్ల తుది జాబితాలను వచ్చే నెల 21న ప్రకటించాలి.

## హైడ్రా పేరుతో హైడ్రామా..

-మొదటిపేజీ తరువాయి

నేడు అక్రమ కట్టడాలని కూల్చేస్తూ డ్రామాలాడుతున్నారు. అప్పుడు ఎలా అనుమతులు ఇచ్చారు? విద్యుత్, నీరు, రోడ్ల సదుపాయాలు ఎలా కల్పించారు? ఇప్పుడు అవన్నీ కూడా లోతుగా చర్చించాల్సిందే. ప్రభుత్వం తీసుకున్న ఏ నిర్ణయమైనా అందరికీ సమానంగా వర్తింపజేయాలి. ఇష్టం వచ్చినట్లు చేస్తామనడం సరికాదు. గతంలో అనుమతులు ఇచ్చిన అధికారులపై కూడా కాంగ్రెస్ సర్కార్ చర్యలు తీసుకోవాలి" అని కిషన్ రెడ్డి డిమాండ్ చేశారు.

**రాజకీయ డ్రామాలు..**

హైడ్రా కూల్చివేతలపై బీఆర్ఎస్(%దీ=వా%), కాంగ్రెస్(%జశీఅస్త్రతీవం౦%) నేతల డ్రామాలు రక్తికట్టించేలా ఉన్నాయని మెదక్ ఎంపీ రఘునందన్ రావు విమర్శించారు. మంచి ఉద్దేశంతో హైడ్రా ఏర్పాటు చేసినట్లు కాంగ్రెస్ చెబుతోందని.. అదే నిజం అయితే ముందు బీఆర్ఎస్ నేతలు ఆక్రమించి కట్టిన భవనాలను కూల్చివేయాలంటూ ఎంపీ డిమాండ్ చేశారు. ఎమ్మెల్సీ కవిత, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఫామ్ హౌస్‌లు కూల్చడానికి ఎందుకు వెనకాడుతున్నారో చెప్పాలంటూ సీఎం రేవంత్ రెడ్డిని ప్రశ్నించారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ నేతలు రాజకీయ డ్రామాలు ఆడుతున్నారని అన్నారు.

**వాళ్లంటే భయం..**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సర్కార్ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, బీఆర్ఎస్ పార్టీకి భయపడుతున్నారని ఎంపీ రఘునందన్ విమర్శించారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో కబ్జాలు పెరిగాయని, కేసీఆర్ హయాంలో ఆక్రమణలకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ముందుగా జన్వాడలో కేటీఆర్ నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన ఫామ్ హౌస్ కూల్చివేయాలంటూ ఆయన కాంగ్రెస్ ప్రభుత్వానికి సవాల్ విసిరారు. కబ్జాలు చేసిన నేతలపై కేసులు పెట్టామని అధికార పార్టీ నేతలు చెప్తున్నారని, అదే నిజమైతే వారిని ఎందుకు అరెస్టు చేయడం లేదని ఎంపీ ప్రశ్నించారు.

## సంపాదకీయం

# వైద్య విద్యార్థులకు రక్షణ ఏది?


మొన్న నిర్భయ, నిన్న దిశ, నేడు కోల్‌కతా ట్రైనీ డాక్టర్‌పై హత్యాచారం... ఇలా దేశంలో ప్రతి 16 నిమిషాలకు ఒక మహిళపై లైంగిక దాడి జరుగుతుంది. దేశంలో మహిళల భద్రత, సంక్షేమం కరువైంది. ఆడపిల్లలపై అమానుష అత్యాచార ఘటనలు నిత్యకృత్యమైనా యి. ఆగస్టు 9వ తేదీ రాత్రి కోల్‌కతా లోని ఆర్‌జీ కర్ బోధన ఆస్పత్రిలో 31 సంవత్సరాల పీజీ డాక్టర్‌పై దారుణంగా లైంగిక దాడి చేసి క్రూరంగా హత్య చేశారు. దీంతో మరోసారి దేశమంతా నిరసన జ్వాలలు చెలరేగాయి. సాధారణంగా రాత్రిపూట అమ్మాయిలు తిరగడం వలన, రెచ్చగొట్టే దుస్తులు ధరించడం వల్ల అత్యాచారాలు జరుగుతున్నాయని అమ్మాయిలను తప్పు పట్టే ఘటనలు లేకపోలేదు. కానీ ఈ పీజీ డాక్టర్ నైట్ డ్యూటీలో ఉండగా జనాలతో కిటకిటలాడే ఆసు పత్రిలో, సెమినార్ రూంలో విశ్రాంతి తీసుకుంటుండగా, రాత్రి 2 గంటల తర్వాత కాళ్లు చేతులు విరిచి, గోళ్లతో రక్కి, మెడ ఎముక విరిచి, తల నుండి పాదాల వరకు రకరకాలుగా గాయపరిచి దారుణాతి దారుణంగా చంపేశారంటే దేశంలో మహిళల భద్రత ఏ మేరకు ఉందో అర్థం చేసుకోవచ్చు. మహిళలు, అర్ధరాత్రి కాదు కదా., పట్ట పగలు నడిచే పరిస్థితులు కూడా కష్టమే. నడిచే వాహనాలలో, గాలిలో ఎగిరే విమానాలలో, పనిచేసే చోట, ఇంటా బయటా అన్నిచోట్ల లైంగిక వేధింపులు విపరీతమవుతున్నాయి. మహిళల రక్షణ భద్రత సంక్షేమం కోసం అనేక చట్టాలు తయారు చేయడం జరిగింది. కానీ వాటి అమలులో చిత్తశుద్ధి లోపించడం, అందులో ఉన్న లొసుగులను ఆసరాగా చేసుకుని శిక్షల నుండి తప్పించుకోవడం, మితిమీరిన రాజకీయ జోక్యంతో బయటపడడం జరుగుతోంది. పాలక ప్రజాప్రతినిధులు సైతం ఈ దారుణాలకు పాల్పడుతుండడం బాధాకరం. గుజరాత్‌లో జరిగిన బిల్కినో భాను ఉదంతం, భారత రెజ్లర్లపై పాలక పార్టీ ప్రజా ప్రతినిధి లైంగిక దాడులకు పాల్పడినట్లు నెలల తరబడి ఆ క్రీడాకారులు రోడ్లపైకి వచ్చి ఉద్యమించడం లాంటి ఘటనలు కోకొల్లలు. మహిళా వైద్యురాలిపై అమానుష హత్యాకాండ జరగడం ఒకటైతే. ఈ ఘోర కృత్యాన్ని దాచిపెట్టే ప్రయత్నాలు జరగడం, తండ్రి లాంటి వాడిని అని చిలక పలుకులు పలుకుతున్న మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ ఆమె ఆత్మహత్య చేసుకున్నదని, ఆమె సెమినార్ రూంకు ఎందుకు వెళ్లవలసి వచ్చిందని మాట్లాడటం.. నేరస్తులకు సహకరించే ప్రయత్నం లాగా కనిపిస్తుంది. ఈ సంఘటనపై దేశవ్యాప్తంగా నిరసనలు చెలరేగడంతో, ఆ ప్రిన్సిపాల్‌ను రాజీనామా చేయించి, మరింత మంచి హోదాలో నియమించారంటే అతగాడికున్న రాజకీయ మద్దతును అర్థం చేసుకోవచ్చు. బాధిత తల్లిదండ్రులకు కొన్ని గంటల పాటు తమ కుమార్తె శవాన్ని చూడనీయకుండా, ఎటువంటి నిరసన కార్యక్రమాలను తెలియజేయకుండా ఉండడానికి డబ్బులు ఎరవేస్తూ పోలీసులు ప్రతిపాదనలు చేశారని వార్తలు. అంటే ఈ సంఘటన వెనుక ఏదో పెద్ద చీకటి కోణం దాగి ఉన్నట్లుగా తెలుస్తుంది. అయితే కేసు విచారణను హైకోర్టు సీబీఐకి అప్పగించడం కోసమెరుపు. ఒక డాక్టర్ తయారు కావడం అంతా ఆషామాషీ కాదు. ఎన్నో సంవత్సరాలు కష్టపడి చదివి ఎంట్రెన్స్‌లలో విజయం సాధించి సీట్ సంపాదించి కఠినమైన విషయాల పట్ల అవగాహన పెంచుకుని పగలనకా రాత్రనకా రేయింబవళ్లు విధులు సేవలు అందించేవారు డాక్టర్లు. నైట్ డ్యూటీ అంటే సాధారణంగా రాత్రిపూట మాత్రమే అనుకుంటాం, కానీ వైద్య విద్యార్థులకు అది 36 గంటల డ్యూటీ. ఆ డ్యూటీలో కనీసం వారికి తినడానికి తీరిక కూడా ఉండదంటే అతిశయోక్తి కాదు. అలాంటి డ్యూటీలు వారానికి కనీసం మూడు చేయాల్సిందే. వాళ్లకు పండుగలు, ఫంక్షన్లు విందులు, వినోదాలు అచ్చట ముచ్చట ఏమీ ఉండవు. వారానికి కనీసం ఒక వారాంతపు సెలవు కూడా ఉండదు. ఇది కోర్సు చదువుతున్న వైద్య విద్యార్థుల ప్రస్తుత పరిస్థితి. ఇలాంటి తరుణంలో వారిపై ఒత్తిడి ఎలా ఉంటుంది? వారి మానసిక పరిస్థితి ఏమిటి? అనేది అర్థం చేసుకోవాలి. విధులు నిర్వర్తించే క్రమంలో పేషంట్లతో పాట్లు, ఒకవేళ పేషంట్ సీరియస్ కండిషన్లో ఉంటే వారి బంధువులైన అటెండర్‌లతో తంటాలు, తగువులు, తన్నులు పడాల్సిందే.. ఇలాంటి బాధలు అనుభవిస్తున్న జూనియర్ డాక్టర్లకు రక్షణ, సంక్షేమం కోసం కళాశాల అధిపతులు, యాజమాన్యాలు, ప్రభుత్వాలు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. వారు సేద తీరుదామంటే తగిన విశ్రాంతి గదులు, టాయిలెట్ సౌకర్యాలు, టీ, టిఫిన్, భోజన వసతు లు ఏవి కూడా సరిగా ఉండవు. శుచి, శుభ్రత, ఆరోగ్యంగా ఉండడానికి సలహాలు ఇచ్చే డాక్టర్లకు అవి కరువు అవడం ఆశ్చర్యకరమైన విషయం. చాలామంది ఇవి తట్టుకోలేక ఆత్మహత్యలకు పాల్పడుతుండడం డిప్రెషన్‌లోకి వెళ్లడం లాంటి మానసిక సమస్యలతో డాక్టర్లు సతమతం అవుతున్నారు. ఇలా వైద్య విద్యార్థులు విపరీతమైన ఒత్తిడితో మానసిక సమస్యల బారిన పడుతున్నారని సాక్షాత్తు జాతీయ మెడికల్ కమిషన్ నివేదిక తెలుపుతుంది. ప్రతి నలుగురు ఎంబీబీఎస్ విద్యా ర్థుల్లో ఒకరు మానసిక సమస్యలు ఎదుర్కొంటున్నారని, ప్రతి ముగ్గురి పీజీ విద్యార్థుల్లో ఒకరిలో ఆత్మ హత్య ఆలోచనలు కూడా వచ్చాయని తెలిపింది. ఈ విధంగా వారు మానసికంగా ఒత్తిడికి గురవుతున్న నేపథ్యంలో రెసిడెంట్ డాక్టర్లు వారానికి 74 గంటలకంటే ఎక్కువ పనిచేయవద్దని, వారానికి ఒకరోజు కచ్చితంగా సెలవు తీసుకోవాలని, వైద్య విద్యార్థులు సెలవు అడిగినప్పుడు తిరస్కరించకుండా మంజూరు చేయాలని జాతీయ మెడికల్ కమిషన్ పలు సూచనలు చేసింది. వీటిని చిత్తశుద్ధితో అమలుపరచాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉన్నది. ప్రజల ప్రాణాలను కాపాడే వైద్యులపై వైద్య సిబ్బందిపై హింసకు వ్యతిరేకంగా సెంట్రల్ ప్రొటెక్షన్ యాక్ట్ తేవాలని పలువురు డాక్టర్లు డాక్టర్ల సంఘాలు డిమాండ్ చేస్తున్నట్లు, ఆ చట్టాన్ని తీసుకువచ్చి మెడికల్ కాలేజీలలో మహిళా డాక్టర్లు సిబ్బందికి భద్రత కల్పించాలి. అత్యాచారాలకు పాల్పడుతున్న నయా కీచ కులను, మానవ మృగాలను తక్షణమే శిక్షించాలి. భారతదేశం ప్రగతి పథంలో పయనించాలంటే స్త్రీల భాగస్వామ్యం అవసరం. అది సాధ్యం కావాలంటే సురక్షితంగా పని ప్రదేశం నుండి ఇంటికి వెళ్లగలగాలి. ప్రతి స్త్రీకి భద్రత గౌరవం అవసరం. అదే విధంగా మహిళా వైద్యులకు, సిబ్బందికి రక్షణ కల్పించాలి. ఆస్పత్రుల్లో భద్రత కోసం జూనియర్ డాక్టర్లు చేస్తున్న పోరాటానికి ప్రజలు మేధావులు, ప్రజాస్వామ్యవాదులు, పౌరసమాజం, రాజకీయ పార్టీలు స్పందించాలి, మద్దతు ఇవ్వాలి. ప్రభుత్వాలు ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నప్పుడు మాత్రమే దేశానికి తలంపు తెచ్చే ఇలాంటి అత్యాచారాలకు అడ్డుకట్ట వేయడానికి సాధ్యమవుతుంది.

# కెమెరాకే ట్రిక్కులు నేర్పిన రాజన్



అద్భుతమైన జ్ఞాపకాలు, తియ్యటి అనుభూతులు, మధుర ఘట్టాలు, గొప్ప సన్నివేశాలు, అపురూప సంఘటనలు, మనసు దోచే దృశ్యాలు, ఆలోచింప జేసే రూపాలు... అరుదైన చిత్రాలు...వెరసి ఫొటోగ్రఫీ. వెలకట్టలేని దృశ్యాలను పదికాలాల పాటు పదిలంగా మన కళ్ల ముందు ఉంచేది ఫొటో. వంద మాటలతో చెప్పలేనిది ఒక్క ఫొటోతో చెప్పడం సాధ్యం. అంతటి శక్తివంతమైనది ఫొటోగ్రఫీ. అలాంటి శక్తిని వశం చేసుకుని ఫోటోతో అద్భుతాలు సృష్టించిన కెమెరా మాంత్రికుడు బండి రాజన్ బాబు. కెమెరాకే ట్రిక్కులు నేర్పిన నేర్పరి రాజన్ బాబు. అంతర్జాతీయ ఖ్యాతి గడించిన రాజన్ బాబు తెలంగాణకు చెందిన వారు కావడం గర్వకారణం. బండి రాజన్ బాబు (ఫిబ్రవరి 9, 1939 – ఆగష్టు 24, 2011) ప్రఖ్యాత ఛాయా చిత్రకారులు. దృశ్య ప్రధానమైన ఛాయా గ్రహణంలో పేరు తెచ్చుకొన్న బండి రాజన్ బాబు 1939, ఫిబ్రవరి 9 న కరీంనగర్ జిల్లా కోరుట్లలో జన్మించారు. రాజన్ బాబంటే తొలుత గుర్తుకు వచ్చేవి అరకు లోయల్లో తీసిన బొండా గిరిజన మహిళల అగణిత ఛాయా చిత్రాలు. బాల్యంలో రంగులు వేయడం, చిత్రాలను గీయడం పట్ల ఆసక్తిని కనబరిచిన రాజన్ బాబు, మంచి చిత్రకారుడు కావల్సి ఉండగా, కుంచె నుండి కెమేరాకు మారడం యాదృచ్ఛికం. బాల్యం నుంచి చిత్రకళ పై మక్కువ ఉన్న రాజన్, 7వ తరగతి చదువు తున్నప్పుడు తన కజిన్ బహుకరించిన సాధారణ కొడాక్ 620 కెమేరాతో తీసిన చిత్రాలు పెక్కుమంది ప్రశంసలు అందుకొని రాజన్ లోని ఛాయాగ్రాహకుడిని వెలికి తీసింది. హైదరాబాదులోని జేఎన్టీయూ ఫైన్ ఆర్ట్స్ కళాశాలలో కమర్షియల్ ఆర్ట్ (వ్యాపార చిత్రకళ) లో డిప్లొమా కోర్స్ లో చేరిన సమయంలో, రాజన్ బాబు ప్రఖ్యాత ఛాయాగ్రహకుడు దివంగత రాజా త్రయంబక్ రాజా బహదూర్ ను కలవటం జరిగింది. రాజా త్రయంబక్ రాజా, రాజన్ బాబును కుంచె స్థానంలో కెమేరా పట్టుకోమన్న సలహా రాజన్ జీవితాన్ని మలుపు తిప్పింది. 5 సంవత్సరాల డిప్లొమా చేసి, కళాశాలలో డిస్టింక్షన్ లో ఉత్తీర్ణుడయి, కళాశాల యాజమాన్యం మెప్పు పొంది అదే కళాశాలలో అధ్యాపకుడిగా చేరాడు. తరువాత ఇక్రిశాట్ లో సైంటిఫిక్ ఫొటొగ్రాఫర్ గా పనిచేశారు. 1978 లో తన ఫొటో స్టుడియో స్థాపించి, రాజన్ స్కూల్ ఆఫ్ ఫోటోగ్రఫీ ప్రారంభించి ఎందరో విద్యార్థులను నిపుణులైన ఛాయా గ్రహకులుగా తీర్చిదిద్దాడు. ఛాయాగ్రహణంలో రాజన్ తొక్కిన కొత్త పుంతలు తనకు దేశీయ, అంతర్జాతీయ గుర్తింపు తెచ్చింది. 1987లో నగ్న చిత్రాలపై ఛాయాచిత్ర కళాకృతులను సమర్పించి రాయల్ ఫోటోగ్రఫీ సొసైటీ ఫెలోషిప్ పొందాడు. ఆంధ్రప్రదేశ్ స్టేట్ అకాడెమీ ఆఫ్ ఫోటోగ్రఫీ కార్యదర్శిగా ఉంటూ, భగవాన్ దాస్ తర్వాత లెన్స్ లైట్ అనే ఛాయాగ్రాహక పత్రికకు సంపాదకత్వం వహించారు. డిజిటల్ ఛాయాగ్రహణానికి ముందు ఛాయాచిత్రాలు డార్క్‌రూం (చీకటి గది) లోనే స్థిర రూపం దాల్చేవి. నెగటివ్ లు వృద్ధి చేయటానికి, స్థిరపరచడానికై రాజన్ తానే రూపొందించుకొన్న రసాయనిక సూత్రం పై ద్రవణాలు కలిపి డెవలపర్ తయారు చేసి, నెగటివ్ లను స్థిరపరిచేవారు. ఈ విధానంలో...చిత్రంలో, నలుపు, తెలుపులను ప్రస్ఫుటంగా చూపే హైడ్రోక్వినాన్ లేకుండా కేవలం మెటల్ తోనే ఫిల్మ్ ను వృద్ధిపరచి, స్థిరపరచి, నలుపు తెలుపులో ఎన్నో కళాఖండాలు సృష్టించారు. ఇది రాజన్ ప్రతిభకు నిదర్శనం. ఫొటొషాప్ లాంటి సాఫ్ట్వేర్లు లేని సమయంలో కూడా రాజన్ అద్భుతాలు చేశారు. తన కళా నైపుణ్యంతో తన ఛాయా చిత్రాలను పలు మార్లు వన్ మాన్ షో లో ప్రదర్శించి, పలువురి ప్రశంసలందుకున్నరు. రాజన్ తీసిన నగ్న చిత్రాలలో రసికత ఉంటుంది కాని అసభ్యతకు చోటు ఉండదు. అందుకే అవి రసజ్ఞుల ప్రశంసలు పొందాయి. కొడాక్ 620 తో మొదలుపెట్టిన రాజన్, తన విద్యార్థులకు ఛాయా గ్రహణ పాఠాలలో భాగంగా బోధించ టానికై, చాలా కెమేరాలు సేకరించారు. వాటిలో ఛాయాచిత్ర కారులలో హోదాకు చిహ్నమైన ఝుంవశ్రీఎశ్రీఝుఎ-ఎవఎఱబఎ-టశీతీఎ్ ఝుఎవతీఝు కూడా ఉంది. ఫిల్మ్ కెమేరా ాాయిఖష్ట్రఱ ్రావత్ఝుఇ నుంచి, ఛాయాగ్రహణం డిజిటల్ దిశగా సాగిన పయనంలో రాజన్ ఝుఅశీఅ 400ణ వాడే వాతు. ఛాయాగ్రహణ శాఖలలో ఒకటైన ఇండస్ట్రియల్ ఫోటోగ్రఫీలో కూడా రాజన్ తన సత్తా చూపారు. నగ్న చిత్రాలకు, అసభ్య చిత్రాలకు మధ్య ఒక గీత ఉంటుంది అనేవారు రాజన్ బాబు. ఛాయాగ్రహణం ఒక భాషైతే, అందులోని వ్యాకరణమే జశీఎజూశీంఱఅశీఅ, జశీశ్రీశీతీ, ాజూఖఎవ, ఖీశీతీఎ, ్రాతీశీజూవతీ జుఇజూశీంబతీవ, ాాఅస్త్రశ్రీవ ఖఅఎ ాఅస్త్రష్ట్ర అని వివరించే వారు. ఈ మెళకువ గ్రహించిన వాడు మంచి ఛాయా గ్రాహకు డవుతాడని రాజన్ అంటుండే వారు. పిక్టోరియల్ ఫొటొగ్రఫీలో తనదైన ముద్ర వేసిన రాజన్ బాబు 2011, ఆగష్టు 24 న తన 73వ ఏట, అనారోగ్యంతో, హైదరా బాదులో మరణించారు. రాష్ట్ర, జాతీయ అంతర్జాతీయ వేదికలపై ఫోటో ప్రదర్శనలు ఏర్పాటు చేసి, లెక్కకు మించిన అవార్డులు, బహుమతులు సొంతం చేసుకున్న రాజన్ బాబు ఫోటోగ్రఫీ కళా కారునిగా చిరకాలం గుర్తుండి పోతారు.

# సాహితీ వాచస్పతి దాశరథి



తెలుగు జాతి గర్వించదగిన సాహితీవేత్త దాశరథి రంగాచార్య. అయన చేసిన బహుముఖ రచనలు అనన్య సామాన్యాలు. అసాధారణ మేథో సంపత్తికి ప్రతిరూపాలు. రంగాచార్య రచనల్లో తెలంగాణదనం నిండుగా పరుచుకొని ఉంటుంది. ప్రగతి శీల భావం ఉప్పొంగుతుంది. వేద విజ్ఞానం ఆధ్యాత్మికతను తట్టి లేపుతుంది. తెలంగాణ గ్రామీణ జన జీవనం సాక్షాత్కారిస్తుంది. అందుకే తెలంగాణ ప్రజలు, పోరాట యోధులు, తీవ్రవాదులు, పీడిత తాడిత ప్రజలు, నిరంకుశ పాలన బాధితులు, చరిత్రకారులు, చివరకు భాగవతోత్తములు... ఒక్కొక్కరికీ ఒక్కొక్క రీతిలో ఆత్మీయ రచయితగా నిలిచారు. ఆయన రచయిత, జీవిత చరిత్రకారుడు మాత్రమే కాదు. తెలుగు, సంస్కృతం, ద్రావిడం, హిందీ, ఉర్దూ, ఇంగ్లీషు భాషలలో గొప్ప పండితుడు, కవి, విమర్శకులు, నాటకకర్త. గొప్ప వక్త. ఏ అంశాన్నైనా అలవోకగా అవలీలగా వీనులకు ఇంపుగా చెప్పగలిగిన వ్యాఖ్యాత. తొలితరం ఉద్యమ రచయిత, తెలంగాణ అజ్ఞాత సాయుధ పోరాట యోధుడు. దాశరథి రంగాచార్యులు 1928, ఆగస్టు 24 న నాటి మహబూబా బాదు జిల్లా, చిన్నగూడూర్ మండలం, చిన్నగూడూర్ లో విద్వాన్ వెంకటాచర్య– శ్రీమతి వెంకటమ్మ దంపతులకు జన్మించారు. పుట్టింది పండిత కుటుంబమే అయినా అనేక ఉద్యమాల్లో పాల్గొన్నారు దాశరథి. ఆయన అగ్రజుడు దాశరథి కృష్ణమాచార్యుల నుండి అభ్యుదయ, విప్లవ భావాలను అలవర్చుకున్నారు. తెలంగాణ సాయుధ పోరాటంలో ఇద్దరూ కలిసి పనిచేశారు. భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం నిజాం సర్కార్ కు వ్యతిరేకంగా పోరాడారు. తెలంగాణ ఉద్యమ జీవితాన్ని సాహిత్య రూపంలో ప్రజలకు అందించారు రంగాచార్య. తెలంగాణ చరిత్ర, ఉద్యమాలు, ప్రజల జీవితం, సాహిత్యం, సంస్కృతి.. ఇలా తెలంగాణకు సంబంధించిన అన్ని అంశాలను రచనల్లో స్పృశించిన సాటిలేని మేటి రచయిత ఆయన. మూడు కావ్యేతిహాసాలను – శ్రీమద్రామాయణము, శ్రీమదాంధ్ర మహాభారతము, శ్రీమద్భాగ వతము, వేదాలు – ఋగ్వేదము, కృష్ణ యజుర్వేదము, శుక్ల యజుర్వేదము, సామవేదము, అధర్వణవేదము ఓకే ఒక్కరుగా సంస్కృతం నుంచి వ్యాఖ్యాన సహితంగా ప్రతికృతి చేసిన ఏకైక రచయిత దాశరథి. ఆరవ తరగతి చదువుతున్నప్పుడే తోటి విద్యార్థులను కూడగట్టి నిజాంకు వ్యతిరేకంగా సమ్మె చేశారు. నిజాం రాజ్యం ఆచంద్రార్కం నిలిచి ఉండాలని పాఠశాలల్లో చేసే ప్రార్థన, తాను చేయడానికి రంగాచార్య నిరాకరించి, నిబంధన మేరకు వారి లాగే కుచ్చు రూమీ టోపీ ధరించడానికి తిరస్కరించి బడి నుండి బహిష్కృతులు అయినారు. ఎక్కడా చదువు కాకుండా నిజాం ప్రభుత్వం ఫర్మానా జారీ చేసింది కూడా. పోలీసు నిర్బంధం, చిత్రహింసల నుంచి తప్పించుకుని అజ్ఞాతంలోకి వెళ్ళి నిజాం వ్యతిరేక పోరాటం క్రియాశీలంగా జరిపారు. తర్వాత నిజాం ప్రభుత్వం వారంటు జారీ చేసినా, రంగాచార్య జాడ కనుక్కోలేక పోయింది. నేరుగా సాయుధ పోరాటంలో పాల్గొన్నారు. పగలు బడిలో పిల్లలకు పాఠాలు చెబుతూనే, రాత్రుళ్లు రైతు కూలీలకు ఉద్యమ బోధ చేసేవారు. తొలి నవల 'చిల్లరదేవుళ్లు'ను 1969లో వెలువరించారు. ఈ నవల 1974లో చలన చిత్రంగా వచ్చింది. 'చిల్లరదేవుళ్లు' 1938కి పూర్వపు తెలంగాణ ప్రజల జీవనాన్ని చిత్రిస్తే, తెలంగాణ సాయుధ పోరాటంలోని 1942–48 సంవత్సరాల మధ్య కాలాన్ని 'మోదుగు పూలు' నవల వర్ణిస్తుంది. చిల్లరదేవుళ్లు', 'మోదుగు పూలు' వంటి నవల్లో తెలంగాణ పలుకుబడులను – నుడికారాన్ని పలికించారు. స్వాతంత్ర్యం తరువాత రెండు దశాబ్దాల సుదీర్ఘ కాలాన్ని 'జనపదం' నవలలో చిత్రించారు. బుద్ధుని జీవిత చరిత్రను 'బుద్ధ భానుడు' పేరుతో అపురూపమైన రచనను 2010 సంవత్సరంలో వెలువరించారు. 1994లో హరివంశ సహిత 'మహా భారతం' రచించారు. 1940ల్లో కోల్ కతాలో వచ్చిన కరువు రక్కసి గురించి ప్రఖ్యాత భారతీయ ఆంగ్ల రచయిత భవానీ భట్టాచార్య రాసిన నవల ఎవ ష్ట్రశీ తీఱఅవం్ాా అస్త్రవతీ'ను 'దేవుని పేరిట' పేరుతో తెలుగులో అనువదించారు. తొలినాళ్ళలో రంగాచార్య పిల్లలకోసం 'వివేకనందుడు', 'మహాత్ముడు', 'కాళిదాసు' అనే మూడు నాటకాలు రచించారు. 1974లో 'శ్రీ వేంకటేశ్వర లీలలు' రచించారు. వేదాలు సామాన్యుడికి సైతం అందించాలనే ఆలోచనతో 70 ఏళ్ళ వయస్సులో బృహత్ కార్యాచరణకు శ్రీకారం చుట్టారు. విస్తృత సాహిత్యాన్ని సరళమైన తెలుగులోకి తేవడం, ముద్రణ, పంపిణీ, వ్యాప్తి కళ్ళార చూడడం రంగాచార్య చేసిన శ్రమఫలం, చేసుకున్న అదృష్టం. ఒక జీవితకాలంలో ఇంత చేసినవారు, ఎదిగినవారు మరొకరులేరు. తెలంగాణ జీవితాన్ని లోకానికి తెలియ జెప్పాలనే చారిత్రక దృష్టితో, దృఢ సంకల్పంతో, తెలంగాణ మీద అభిమానంతో, అందమైన శైలిలో రచనా వ్యాసంగాన్ని ఆయన సాగించారు. 1951లో ఉపాధ్యాయ వృత్తిలో ప్రవేశించారు. తరువాత 1957లో సికింద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ లో చేరి, ఉద్యోగం చేస్తూనే బీఏ, ఎల్‌ఎల్‌బీ చేశారు. 32 సంవత్సరాల పాటు పనిచే చేసి, 1988లో అసిస్టెంట్ కమిషనర్‌గా ఉద్యోగ విరమణ చేశారు. రంగాచార్య 2015 జూన్ 8వ తేదీన కన్ను మూశారు.

# తెలుగు మహిళల హృదయ నేత్రి

ప్రపంచం గర్వించదగ్గ తెలుగు స్త్రీవాద రచయిత్రి మాలతీ చందూర్. చదువు ఎక్కువగా చదువక పోయినా, తెలుగు భాషకు, తెలుగు మహిళకు పట్టాభిషేకం చేసి, సాహిత్య అకాడమీ బహుమతి గ్రహీతగా గుర్తింపు పొందిన ప్రతిభాశాలి. రచయిత్రిగా, కాలమిస్టుగా, 1950ల నుండి దాదాపు మూడు దశాబ్దాల పాటు తెలుగువారికి ఆమె సుపరిచితం. మాలతీ చందూర్ (1930 – ఆగష్టు 21, 2013) కృష్ణా జిల్లా లోని నూజివీడులో 1930 లో జన్మించారు. ఊర్లో ఉయ్యూరు రాజావారి దివాణం పక్కనే ఎస్ఆర్ఆర్ పాఠశాలలో 8వ తరగతి వరకు ఎస్ఎస్ఆర్ పాఠశాలలోనే చదివారు. 8వ తరగతి పూర్తి కాగానే ఏలూరు వెళ్ళి, అక్కడ వారి మామయ్య (చందూర్) ఇంట్లో ఉండి చదువు కున్నారు. ఏలూరు లోని వల్లూరు సెయింట్ థెరిస్సా స్కూల్లో ఇంగ్లీషు మీడియంలో చేరారు. అప్పుడు చందూర్ గారి ద్వారా డి.కామేశ్వరి, ఆనందా రామం, అరవిందా చారి, సక్కుబాయి వంటి వారితో పరిచయం ఏర్పరుచు కున్నారు. ఏలూరులో వారున్న ఇంటికి దగ్గరగా 'కథావీధి' అనే సాహిత్య పత్రిక ఉండేది. అక్కడికి శ్రీశ్రీ, విశ్వనాథ సత్యనారాయణ, కృష్ణశాస్త్రి, నండూరి సుబ్బారావు, వెంకటచలం, కావలి లక్ష్మీనరసింగం మొదలైన వారు వచ్చేవారు. 1947లో ఆమె, తన మేన మామ ఎన్. ఆర్. చందూర్ రచయిత, జగతి పత్రిక సంపాదకులు)ను వివాహం చేసుకున్నారు. మద్రాసు చేరుకుని, జార్జిటాన్‌లో అద్దె ఇంటిలో ఉంటూ, మద్రాసులో ప్రైవేటుగా ఎస్ఎస్ఎల్‌సి పూర్తి చేశారు. 1949లో వారి రచనా వ్యాసంగం ప్రారంభించారు. అప్పట్లో రేడియోలో ఆమె రచనలను చదివి వినిపించేవారు. ఆ రోజుల్లో ఎగ్మోర్‌లో ఉన్న రేడియో స్టేషన్‌కు వెళితే ఒక సాహితీ సభకు వెళ్ళిన అనుభూతిని పొందేవారు. అక్కడే ఆచంట జానకిరాం, బుచ్చిబాబు, జనమంచి రామకృష్ణ, పి.వి.రాజమన్నార్, ముని మాణిక్యం నరసింహారావు వంటి వారిని దగ్గరగా గమనించే అవకాశం ఆమెకు కలిగింది. 1952 నుంచి రచనా వ్యాసంగంలో తీరిక లేకుండా గడిపారు. భర్త చందూర్‌ను ఎప్పుడూ "మామయ్య"గానే సంబోధించే మాలతి అన్యోన్న దాంపత్యలో ఆనందాన్ని పొందారు. సంతానం లేని మాలతీ, చందూర్ దంపతులు రచనలే తమ సంతానంగా, సాహితీ ప్రియులే బంధువులుగా గడిపారు. మద్రాసులో తెలుగు సాహితీ సంస్థలకూ, సామాజిక ప్రముఖులకూ పెద్ద దిక్కుగా నిలిచారు. దుర్గాబాయి దేశ్‌ముఖ్ స్థాపించిన 'ఆంధ్ర మహిళా సభ' నిర్వహణలో, అభివృద్ధిలో దంపతులు ప్రధాన పాత్రలు పోషించారు. 1950లలో 'ఆంధ్రప్రభ' వారపత్రికలో 'ప్రమదావనం' పేరిట స్త్రీల కోసం ప్రత్యేకంగా మాలతీ చందూర్‌తో కాలమ్ ప్రారంభించారు. ప్రమదావనం ద్వారా దశాబ్దాల కాలంగా పాఠకులతో ప్రశ్నలు, జవాబులు శీర్షికను విజయ వంతంగా నడుపుతూ, తెలుగు కాలమిస్టుల చరిత్రలో మాలతీ చందూర్ ఓ అరుదైన ఘనత సాధించారు. ఆ శీర్షికలో వంటలు, వార్పులే కాకుండా ఇంగ్లీషు నవలలను పరిచయం చెయ్యటం, విదేశాలలో తిరిగి వచ్చిన వారి చేత వారి అనుభవాలు రాయించటం మొదలైనవి చేశారు. ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చే వారు. ఎప్పుడూ వంటింటికి దూరంగానే గడిపిన మాలతీ చందూర్ రాసిన 'వంటలు – పిండి వంటలు' రచన తెలుగునాట ఎంతో ప్రసిద్ధం. వంటల పుస్తకాలు కొత్తగా పెళ్ళయిన అమ్మాయిలకు ఉపయోగకరంగా ఉండేవి. మాలతీ చందూర్ రాసే "జవాబులు" ఆడవారితో పాటు మగవారు కూడా చదివేవారు.

# నాలుగు నెలల్లో రూపురేఖలు మారనున్న తుర్కయంజాల్ పురపాలక సంఘం.





**పార్టీలకు అతీతంగా, అన్నీ వార్డుల అభివృద్ధికి కృషి..**
**మౌళిక వసతుల కల్పనకు కృషి: రోడ్డు అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రాంరెడ్డి**

**తుర్కయంజాల్,ఆగస్టు 24(శాసన సభ ):** తుర్కయంజాల్ మున్సిపల్ రూపు రేఖలు 4 నెలలలో మారుతున్నాయని రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మెన్ మల్ రెడ్డి రాం రెడ్డి అన్నారు. శనివారం పురపాలక సంఘం సాధారణ సమావేశం ఓ కన్వెన్షన్ హాల్ లో పర్సన్ మల్ రెడ్డి అనురాధ రాంరెడ్డి అద్యక్షతన నిర్వహించిన సమావేశానికి, ముఖ్య అతిదిగా మల్ రెడ్డి రాం రెడ్డి హాజరై ప్రసంగించారు. యూజి.ఎఫ్ ఐ డి సి,హెచ్ఎండిఏ పురపాలక సాధారణ నిధుల నుండి రూ.176 కోట్ల 46 లక్షల పనులకు ఆమోదం తెలపినట్లు తెలిపారు. ఈ నిధులతో పురపాలక సంఘం ఎంతో అభివృద్ధి చెందుతుందన్నారు. పార్టీలకు అతీతంగా, అన్నీ వార్డుల అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. ప్రజల సమస్యలను తీర్చిదిద్దడానికి, కౌన్సిలర్లందరూ కృషి చేయలన్నారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ అర్బన్స్ ఫైనాన్స్ మరియు ఇన్ ఫ్రా స్ట్రాక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ చల్లా నరసింహారెడ్డి హాజరై పురపాలక అభివృద్ధికి మల్ రెడ్డి రాంరెడ్డి గారి అభ్యర్ధన మేరకు 25 కోట్ల నిధులను టి యు ఎఫ్ ఐ డి సి నుండి కేటాయిస్తున్నట్లు తెలిపారు. ప్రజలకు మౌలిక వసతుల కల్పనకు, కొత్త కాలనీల అభివృద్ధికి, టి యు ఎఫ్ ఐ డి సి నిధులు ఖర్చు చేయుట శుభ సంధర్భం అన్నారు. చైర్ పర్సన్ మాట్లాడుతూ అన్నీ వార్డుల అభివృద్ధికి, వీధి లైట్ల ఏర్పాటు, నీటి సమస్యలు తీర్చడానికి కావలసిన చర్యలు, వినాయక నిమజ్జనానికి కావలసిన ఏర్పాట్లు, పారిశుద్ధ్య నిర్వహణ, వీధి కుక్కల నియాత్రణ పై చర్చించారు. కౌన్సిల్ సమావేశం ప్రారంభానికి ముందు తొర్రూర్ మాజీ సర్పంచ్ మేకం అంజయ్య కి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కే.అమరేందర్ రెడ్డి, వైస్ చైర్ మెన్ గుండ్ల పల్లి హరిత ధన్ రాజ్ గౌడ్, కౌన్సిలర్లు, ట్రాఫిక్ ఇన్స్ పెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, గురు నాయుడు,హెచ్ఎండబ్ల్యూఎస్ డీజీఎం సునీల్, నీటి పారుదల శాఖ ఏ.ఈ.తస్లిన్ రాజా, ఏ.ఈ.రాములు, ఆర్ అండ్ బి ఏ ఈ. వినోద్ కుమార్, పురపాలక డి. ఈ.సత్యనారాయణ, ఏఈ.బిక్షపతి, మేనేజర్ శ్రీధర్ రెడ్డి, ఆర్. ఓ. శ్రీనివాసులు, శానిటరీ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్ పుర సిబ్బంది పాల్గొన్నారు.

# గురు నానక్ విద్యాసంస్థలలో ఘనంగా 24వ ఓరియెంటేషన్ డే






**ఇబ్రహీంపట్నం, ఆగస్టు 24 శాసనసభ న్యూస్ ప్రతినిధి:** రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం సమీపంలోని గురు నానక్ (జి.ఎన్.ఐ.టి.సి, జి.ఎన్.ఐ.టి) విద్యాసంస్థలలో మొదటి సంవత్సరం బి.టెక్ కోర్స్ లలో అడ్మిషన్స్ పొందిన విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు ఓరియెంటేషన్ డే ను శనివారం నిర్వహించడం జరిగింది. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డాక్టర్ కె వెంకటేశ్వరరావు, రిజిస్ట్రార్, నానోటెక్నాలజీ విభాగం ప్రొఫెసర్, జవహర్‌లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్శిటీ (జె ఎన్ టియు) హైదరాబాద్, శ్రీ అశ్విని కుమార్ సంగాంకర్, రిటైర్డ్ డి ఆర్ డి ఎల్ సైంటిస్ట్ 'జి', హైదరాబాద్ విచ్చేసి విద్యార్థులను వారి తల్లి తండ్రులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులందరూ తమ లక్ష్యాలను ఎల్లప్పుడూ తమ ముందు ఉంచుకోవాలని సూచించారు. ప్రతి రోజు తమ లక్ష్యాలను చేరుకునే దిశగా ఎంతవరకు వెళ్లారో పరీక్ష చేసుకోవాలని అన్నారు. మంచి విద్య అనేది అంకితభావం మరియు క్రమశిక్షణతో వస్తుందని చెప్పారు. విద్యార్థులను మెరుగైన పౌరులుగా మార్చే విధంగా కమ్యూనికేషన్ స్కిల్స్‌ను పెంపొందించుకోవాలని సూచించారు. పరిశ్రమలకు, ఐ టి సంస్థలకు అవసరమైన స్కిల్ సెట్స్ వేగంగా మారుతున్నాయని, ఉన్నత విద్యా వ్యవస్థలోని పాఠ్యాంశాలు మరియు బోధనా పద్ధతుల్లో మార్పును అవి ప్రభావితం చేస్తున్నాయని అందుకు అనుగుణంగా విద్యార్థులు శిక్షణ పొందాలని వారు అభిప్రాయపడ్డారు.



గురు నానక్ విద్యాసంస్థల వైస్-చైర్మన్, గురు నానక్ యూనివర్సిటీ ఛాన్సలర్ సర్దార్ గగన్ దీప్ సింగ్ కోహ్లీ మాటాడుతూ తమ విద్యాసంస్థలలో (జి.ఎన్.ఐ.టి.సి, జి.ఎన్.ఐ.టి) ప్రవేశం పొందిన 24 వ బ్యాచ్ విద్యార్థులకు స్వాగతం పలుకుతున్నట్లు, వారి నాలుగు సంవత్సరాల విద్యాభ్యాసాన్ని విజయవంతంగా పూర్తి చేసుకుని ఉన్నతమైన ఉద్యోగాలు పొందాలని తద్వారా తల్లిదండ్రులకు, కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. విద్యా సంస్థల ప్రారంభం నుంచి నాణ్యమైన విద్యనందించడం తమకు ఎంతో ఆనందాన్ని ఇస్తోందని అన్నారు. తమ విద్యాసంస్థల్లో ర్యాగింగ్ వంటి సమస్యలు పూర్తిగా తొలగిపోయాయని, విద్యార్థులకు క్రమశిక్షణతో చదువుకునేందుకు అనువైన వాతావరణం కల్పించేందుకు హాస్టల్ వసతి, ఇంటర్నెట్ వంటిమౌలిక సదుపాయాలు తమ విద్య సంస్థలో కల్పించామన్నారు. విద్యా సంస్థల మేనేజింగ్ డైరెక్టర్ మరియు గురు నానక్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ హెచ్.ఎస్. సైని, మాట్లాడుతూ విద్యాసంస్థలలో ఉన్న అధునాతన లాబొరేటరీలు, లైబ్రరీ వంటి అనేక సదుపాయాలు ఉపయోగించుకుని విద్యార్థులు ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని అన్నారు. ప్రతి విద్యార్థికి తమ సబ్జెక్టలలో ఎడ్యుకేషన్ మెటీరియల్ మరియు సందేహాలను అడిగే హక్కు ఉంది అని అన్నారు. నెలకోసారి క్యాంపస్‌కు వచ్చి తమ విద్యార్థి పురోగతిని చూడాలని ఆయన తల్లిదండ్రులకు సూచించారు. గురునానక్ విద్యాసంస్థలు అంతర్జాతీయ విశ్వవిద్యాలయాలు మరియు మల్టీ నేషనల్ కంపెనీలతో ఒప్పందం కలిగి ఉన్నాయని, విద్యార్థులకు శిక్షణ ఇచ్చి పరిశ్రమలకు ఐ టి కంపెనీల అవసరాలకు అనుగుణంగా విద్యార్థులను సిద్ధం చేస్తున్నట్లు ఆయన అన్నారు.

జి.ఎన్.ఐ.టి.సి డైరెక్టర్ డాక్టర్ ఎస్. శ్రీనాధ రెడ్డి, మాట్లాడుతూ క్యాంపస్ రూల్స్, అకాడమిక్ రేగులేషన్స్, బి.టెక్ కోర్స్ స్ట్రక్చర్, మరియు విద్యా సంస్థలు అందిస్తున్న వివిధ సదుపాయాల గురించి విపులంగా వివరించారు. జి.ఎన్.ఐ.టి డైరెక్టర్ డాక్టర్ సంజీవ్ శ్రీవాస్తవ, జి.ఎన్.ఐ.టి ప్రిన్సిపాల్ డాక్టర్ కొడుగంటి వెంకట రావు, జాయింట్ డైరెక్టర్-జి.ఎన్.ఐ.టి.సి, డాక్టర్ పి. పార్థసారధి, అసోసియేట్ డైరెక్టర్ -జి.ఎన్.ఐ.టి.సి, డాక్టర్ రిషి సయాల్, డీన్ ఆర్ అండ్ డి డాక్టర్ ఎస్ వి రంగనాయకులు, జి.ఎన్.ఐ.టి.సి ఫస్ట్ ఇయర్ అసోసియేట్ డైరెక్టర్ డాక్టర్ కేదార్నాథ్, వినయ్ చోప్రా, డైరెక్టర్ ప్లేసెమెంట్ అండ్ కార్పొరేట్ అఫైర్స్, శ్రీ ఏ ఏం ఏ మజీద్ జీ ఏం అడ్మిన్ , జి ఎన్.ఐ.టి సి ఫస్ట్ ఇయర్ కోఆర్డినేటర్ డాక్టర్ విజయ లక్ష్మి, హెచ్ ఓ డి లు, అధ్యాపకులు మరియు నూతన విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# మౌనిక- శ్రీనివాస్ గౌడ్ వివాహ వేడుకలో పదో తరగతి సోపతి గాళ్లు

**యాచారం, ఆగస్టు 24(శాసన సభ )** స్నేహమేరా జీవితం స్నేహమేరా శాశ్వతం, స్నేహానికా అన్న మిన్న లోకాన లేదురా, దోస్త్ మేరా దోస్త్ తూ హై మేర జాన్ ఇలా హృదయాన్ని ద్రవింపజేసే మహాకవుల కలం నుండి జాలువారిన శ్రావ్యమైన గీతాలు నిత్యం స్నేహితుల హృదయాలలో మారుమ్రోగు తూనే ఉన్నాయి. ఈ నేపథ్యంలో శ్రీ లక్ష్మీ సత్యనారాయణ గార్డెన్స్ తమ్మల్లోని గూడ గెట్ మాల్, యాచారం మండలంలో 10వ తరగతి పూర్వ విద్యార్థి అయిలి శ్రీనివాస్ గౌడ్, మౌనికల వివాహానికి తనతో చదువుకున్న విద్యార్థులు హాజరై వివాహాన్ని కళ్లారా తిలకించి నిండు నూరేళ్లు సుఖశాంతులతో వర్ధిల్లాలని శ్రీనివాస్ గౌడ్ ను ఆలింగనం చేసుకుని దీవించారు. ఈ వివాహ వేడుకల్లో పూర్వ విద్యార్థులు సుమతి,





మంజుల, చామంతి, వనజ, సంధ్య, పోలగోని రాజేష్ గౌడ్, వనపర్తి నర్సింహ్మా , మైలారం పాండు, ఉడతల గిరి గౌడ్, ఆయిల్ పెద్దయ్య గౌడ్, రొక్కం సంజీవరెడ్డి, వడ్లకొండ శ్రీశైలం, వడ్లకొండ రవీందర్, అనిమల్ల యాదయ్య, శిరసవాడ శ్రీను, శంకరాచారి, సురు,అబ్బయ్య, అజిత్, రేవల్లి జంగయ్య, ఆవంచల వెంకటయ్య, లింగస్వామి, దండేటికార్ మల్కొజీ, లక్ష్మి నర్సింహ్మా చారి,పరమేష్, రమేష్, వీ.శ్రీను, ఎలిమినేటి అంజయ్య, మొగలి రాములు, మొగిలి లక్ష్మణ్,పరమేష్,ఎడుదొడ్ల వెంకట్ రెడ్డి, దేరంగుల సతీష్,

## భక్తిశ్రద్ధలతో వరలక్ష్మీ వ్రతం



**ఇబ్రహీంపట్నం,ఆగస్టు 24 శాసనసభ న్యూస్ ప్రతినిధి:** భక్తి శ్రద్ధలతో వరలక్ష్మీవ్రతం ఆచరించిన నాయిని రజిని సత్యనారాయణ దంపతులు ఇబ్రహీంపట్నం మున్సిపల్ పరిధిలో బిజెపి రాష్ట్ర నాయకులు, నాయిని రజిని, సత్యనారాయణ దంపతులు. శ్రావణమాసం వరలక్ష్మి వ్రతం పురస్కరించుకొని, వైభవలక్ష్మి వ్రతం చాలా వైభవంగా ఘనంగా, నిర్వహించారు.ఉపవాసంతో 21 రకాల ప్రసాదాలు, అన్నదాన వితరణ, లలిత సహస్ర,నామాలతో, ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో హిందూ వాహిని సంఘాలు నేతలు, స్థానికులు భారీగా పాల్గొన్నారు.

## బిఆర్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలోబియ్యం,ఆర్థికసహాయం అందజేత



**ఇబ్రహీంపట్నం,ఆగస్టు 24 శాసనసభ న్యూస్ ప్రతినిధి:** ఇబ్రహీంపట్నం మండలం ఉప్పరిగూడ గ్రామంలో కీ.శే నర్కుడి బాలయ్య కనిష్ట కూతురు వివాహానికై మాజీ సర్పంచ్ బూడిదరామ్ రెడ్డి 5000 రూపాయలు, క్వింటాలు బియ్యం వితరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ బూడిద నరసింహ్మారెడ్డి, బొడుసు వెంకటేష్, నరుకుడి శ్రీనివాస్, బోసుపల్లి హరికృష్ణ, నల్లోల బుగ్గ రాములు తదితరులు పాల్గొన్నారు.

## సాయి జీనియస్ హై స్కూల్లో ముందస్తు కృష్ణాష్టమి వేడుకలు



**కోరుట్ల శాసనసభ న్యూస్ ప్రతినిధి ఆగష్టు 24** జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణం లోని సాయి జీనియస్ హై స్కూల్ లో కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఇట్టి సందర్భంగా చిన్నారులు చిన్ని కృష్ణులు గోపికల వేషధారణలతో అందరిని అలరించారు. కురుక్షేత్రాన్ని నడిపించిన శ్రీకృష్ణుని జన్మదిన సందర్భంగా జరుపుకునే కృష్ణాష్టమి వేడుకలు అందర్నీ ఆకట్టుకున్నాయి. దీనిలో భాగంగా పిల్లలు సాంస్కృతిక కార్యక్రమాలు చిన్ని కృష్ణుని ఉట్టి కొట్టే కార్యక్రమం అందర్నీ అలరించాయి. ఇట్టి కార్యక్రమంలో కరస్పాండెంట్ చౌకి రమేష్ , ప్రిన్సిపాల్ చౌకి సుధా రాణి , ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా లయన్ బి.ఆర్ రావు జన్మదిన వేడుకలు



**ఇబ్రహీంపట్నం, ఆగస్టు 24 శాసనసభ న్యూస్ ప్రతినిధి:** లయన్స్ క్లబ్ అఫ్ ఇబ్రహీంపట్నం ఆధ్వర్యంలో స్థానిక వినోభా నగర్ లోని మాతాపిత సేవాసదనం లో మాజీ డిస్ట్రిక్ట్ గవర్నర్, పాస్ట్ మల్టీపుల్ కౌన్సిల్ చైర్మన్ లయన్ బీ.ఆర్ రావు జన్మదిన వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఇబ్రహీంపట్నం లయన్స్ క్లబ్ చైర్మన్ లయన్ సిహెచ్. నర్సింహ్మా ఆధ్వర్యంలో ఆశ్రమం లోని వృద్ధులకు భోజన వసతి కల్పించారు. అందులో పనిచేసే వారికి సుమారు 12మందికి ఉచితంగా చీరల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ కాబినెట్ మెంబెర్ లయన్ కె.వి రమేష్ రాజు, లయన్ మెంబర్లు లయన్ జలమోని రవి, లయన్ బిక్షపతి కుర్మ, ఆశ్రమ నిర్వాహకులు భాస్కర్ రావు, ఆశ్రమం లోని వారు పాల్గొన్నారు.

టి ఎస్ ఆర్ టి సి లో స్టేట్ బెస్ట్ డ్రైవర్ గా ఆర్టీసీ చైర్మన్ సజ్జనార్ సమక్షంలో తెలంగాణ రాష్ట్ర మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ చేతుల మీదుగా అవార్డు, 51000/- నగదు బహుమతి అందుకున్న చింతపల్లి మండలం మల్లారెడ్డిపల్లి గ్రామానికి చెందిన వడ్డపల్లి వెంకట్ రెడ్డి. ఆయనకు పలువురు ఆర్టీసీ స్నేహితులు, బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

**చింతపల్లి ఆగస్టు 24 శాసనసభ న్యూస్ ప్రతినిధి:**



# డబల్ బెడ్ రూమ్ ఇండ్ల కొరకు
# నూతన దరఖాస్తుల స్వీకరణ

**జగిత్యాల శాసనసభ న్యూస్ ప్రతినిధి ఆగష్టు 24** జగిత్యాల పట్టణం (నూకపల్లి) శివారులో నిర్మించిన మిగిలిన డబల్ బెడ్ రూమ్ ఇండ్ల కొరకు మీ సేవ ద్వారా నూతన దరఖాస్తుల స్వీకరణ రాష్ట్రంలోనే ఎక్కడా లేనివిధంగా జగిత్యాల మున్సిపల్ పరిధిలో 4500 డబుల్ బెడ్ రూమ్ మంజూరు చేసుకొని పూర్తి చేయబడినవి. గత సంవత్సరం మీసేవ ద్వారా దరఖాస్తులు స్వీకరించి వెరిఫై చేయించి అర్హులైన 80% గృహములు లబ్ధిదారులకు కేటాయించడం జరిగినది. మిగిలిన 20% గృహములు మీ సేవ ద్వారా 27.08.2024 నుండి 09.09.2024 వరకు దరఖాస్తు చేసుకొనుటకు అనుమతి ఇవ్వడం జరిగినది. కావున గతంలో అప్లై చేసుకుని అర్హులు కానీ అనర్హుల అప్లికేషన్లు స్వీకరించబడవు. గతంలో దరఖాస్తు చేయని వారు మహిళ లబ్దిదారులు మాత్రమే పై తేదీలలో దరఖాస్తు చేసుకొనుటకు వీలుబడును రేషన్ కార్డు మరియు ఆధార్ కార్డు జగిత్యాల పట్టణమునకు ఉండి కిరాయి ఇంటిలో, గుడిసెలో నివసించేవారు దరఖాస్తు చేసుకొనుటకు అర్హులు. గతంలో ఇందిరమ్మ గృహంలో నిర్మించినవి అట్టి గృహములలో 2 బిహెచ్ కె లు నిర్మాణములో పోయినవారు అప్లై చేసుకోగలరు. అప్లై చేసుకున్న లబ్ధిదారులు ఈ క్రింది విధంగా తెలిపిన డాక్యుమెంట్ జిరాక్స్ కాపీలు మీ సేవ కేంద్రంలో జత చేయవలెను.

1. డబల్ బెడ్ రూమ్ కొరకు అప్లికేషన్ ఫామ్ పూర్తి చేసినది
2. రేషన్ కార్డు (జగిత్యాలకు చెందినది) జిరాక్స్ కాపీ
3. ఆధార్ కార్డు జిరాక్స్ కాపీ (ఆరిజ్దారురాలుది)
4. ఆధార్ కార్డు (రేషన్ కార్డులో ఉన్న కుటుంబ సభ్యుల జిరాక్స్ కాపీలు)
5. ఆధాయ సర్టిఫికెట్ ( జిరాక్స్ కాపీ ఆర్జిదారురాలు )
6. ఓటర్ కార్డు (అప్లై చేసిన ఆర్జిదారురాలు జిరాక్స్ కాపీ )
7. బ్యాంకు ఖాతా పాస్ బుక్ (జిరాక్స్ కాపీ అప్లై చేసిన ఆర్జిదారురాలు)
8. ఆర్జిదారురాలు పాస్ పోర్ట్ సైజ్ ఫోటో అప్లికేషన్ కు జత చేయాలి



9. వికలాంగులు అయినచో (సదరం క్యాంపు ద్వారా స్వీకరించబడిన వికలాంగుల సర్టిఫికెట్ జిరాక్స్ కాపీ జత చేయవలెను
10. కుటుంబ మహిళల చనిపోయిన యెడల డెత్ సర్టిఫికెట్ తో కుటుంబ సభ్యుల సర్టిఫికెట్ తహశీల్దార్ నుండి తీసుకుని భర్త అప్లై చేసుకోవాలి

పైన తెలిపిన ఒక్క డాక్యుమెంట్ జిరాక్స్ లేకున్నా మీసేవలో అప్లికేషన్ తీసుకోబడదు. ఒకవేళ ఎవరైనా మీ సేవ ద్వారా వారు డాక్యుమెంట్ లేకుండా తీసుకున్నచో వారిపై చర్యలు గైకొనబడును. మహిళ పేరు పైననే అప్లికేషన్ తీసుకొనవలెనుతేదీ 27.08.2024 నుండి 09.09.2024 వరకు మాత్రమే మీసేవ ద్వారా స్వీకరించబడును. ఆ తర్వాత స్వీకరించబడవు. ప్రజావాణిలో అలాగే జిల్లాలో వివిధ అధికారులకు, ప్రజాప్రతినిధులకు అందించిన దరఖాస్తులు పరిధిలోకి తీసుకోబడవు. మీసేవ ద్వారా అప్లై చేసిన దరఖాస్తులు మీసేవ నిర్వాహకులు వారి వద్దన జాగ్రత్తపరిచి తేదీ 10.09.2024 రోజున జగిత్యాల తాసిల్దార్ కార్యాలయంలో అందజేసి రశీదు తీసుకోగలరు. ఆర్జిదారులు ఎవరు కూడా తహశీల్దార్,ఆర్డీవో, జిల్లా కలెక్టర్ కార్యాలయమునకు వెళ్లవలసిన అవసరం లేదు. వచ్చిన ఆర్జీలన్నియు తహశీల్దార్ వార్డుల ద్వారా విభజించిన తర్వాత జిల్లా అధికారుల బృందంతో దరఖాస్తులు పరిశీలించి వార్డు సభల అనంతరం అర్హుల జాబితా రూపొందిస్తారు. అటు పిదప లాటరీ పద్ధతిలో గృహములు అల్లాట్ చేయబడును. డబల్ బెడ్ రూమ్ నూకపల్లి కాలనీలో మిగిలిన మౌలిక వసతులు (నీటి వసతీ, కరెంటు వసతి, డ్రైనేజ్ సెప్టిక్ ట్యాంక్ నిర్మాణం) 2 నెలలో పూర్తి చేయుటకు సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగినది. లబ్ధిదారులు ఎంపిక కూడా 2 మాసములో పూర్తి చేయుటకు ఆర్డిఓ, తహశీల్దార్ జగిత్యాల గార్లకు ఆదేశాలు ఇవ్వడం జరిగినది. ఏ ఒక్క ఆర్జిదారు మధ్యవర్తులకు ఆశ్రయించకూడదు. ఎవరైనా ఆర్జిదారులు పరిశీలన చేయునప్పుడు అధికారులను ఇంకా ఎవరైనా మధ్యవర్తులను ఆశ్రయించినట్లు, తప్పు చేసినట్టు తెలిసిన ఎడల ఆర్జిదారులు, అధికారులను ప్రోత్సహించిన వారిపై కఠిన చర్యలు తీసుకోబడునని కలెక్టర్ సత్యప్రసాద్ పత్రిక ప్రకటనలో తెలిపారు.

# చింతపల్లి మండల స్థాయి క్రీడాపోటీలు విజయవంతం





గెలుపొందిన క్రీడాకారులకు మండల విద్యాధికారి గురువారం బహుమతులు ప్రధానం

చింతపల్లి మండలం కుర్మపల్లి గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో క్రీడాపోటీల ప్రారంభోత్సవానికి ముఖ్య అతిధిగా స్థానిక శాసన సభ్యులు నేనావత్ బాలు నాయక్ హాజరై క్రీడలను శనివారం ప్రారంభించారు. విద్యార్థులనుద్దేశించి సందేశం ఇచ్చారు. పాఠశాలకు అవసరమైన వసతులనం త్వరలో సమకూరుస్తామని హామీఇచ్చారు. కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే బాలు నాయక్ కు మండల విద్యాధికారి గురువారావు గారికి, అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు, సహకరించిన పోలీసు వారికి, పత్రికా విలేకరులకు కురుమేడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పద్మాచారి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి భోజన వసతి ఏర్పాటు చేసిన బొడ్డు శ్రీనివాస్ కు, బహుమతులు ప్రధానం చేసిన విద్యాధికారికి, క్రీడాకారులకు జెర్సీలు అందించిన రవిశంకర్ రెడ్డికి, ఆర్థిక సహాయం అందించిన ఈరటి మల్లేష్ కు, అనితా శ్రీశైలం, కట్ట మహేష్, ఈరటి యాదయ్య, పిఎస్ హెచ్ఎం నారాయణరెడ్డికి, పాఠశాల ప్రధానోపాద్యాయులు, ఉపాధ్యాయ బృందానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం క్రీడలుతో గెలుపొందన క్రీడాకారులకు మండల విద్యాధికారి గురువారావు బహుమతులను అందించారు. అనంతరం దాతలకు శాలువాలతో సన్మానం చేయడం జరిగింది. ఈ క్యాక్రమాన్ని విజయవంతం చేసిన ఉపాధ్యాయిని, ఉపాద్యాయులను మండల విద్యాధికారి గురువారావు ప్రశంసించారు.

# బదిలీపై వెళుతున్న వ్యవసాయ అధికారులు జ్యోతిశ్రీ, సరితలకు సన్మానం

**మంచాల, ఆగస్టు 24 శాసనసభ న్యూస్ ప్రతినిధి:** మంచాల మండలం కేంద్రంలో ని రైతు వేదికలో మంచాల మండలం నుండి బదిలీపై మరో చోటుకు వెళుతున్న వ్యవసాయ శాఖఅధికారులకు వీడ్కోల సమావేశం శనిజరిగింది. ఈ సమావేశంలో బదిలీ అయిన మంచాల మండలం వ్యవసాయ అధికారినిగా పని చేసిన జ్యోతి శ్రీ, ఏ ఈ ఓ అధికారి సరితలను నూతనంగా మంచాల మండలం వ్యవసాయ అధికారి గా మాధవిలత, ఈ ఓ గా సాయి వాణి బాధ్యతలు చేపట్టిన వ్యవసాయ అధికారులకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శాలువాలతో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మాధగోని జంగయ్య గౌడ్, శ్రీనివాస్ నాయక్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మాధగోని జంగయ్య గౌడ్ మండలం ఎస్టీ సెల్ నాయకుడు నేనావత్ శ్రీనివాస్ నాయక్ మాట్లాడుతూ మంచాల మండలం ఏగ్రామం నుండి ఏ రైతు ఫోన్ చేసినా రైతుల సమస్యలు తెలుసుకొని వెంటనే స్పందించి రైతులకు భూముల దగ్గరకు వెళ్ళి రైతుల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి రైతుల సమస్యలు పరిష్కారానికి కృషిచేసిన గొప్ప వ్యవసాయ అధికారి జ్యోతి శ్రీ మేడం అన్నారు. ఆమె వెంట ఏ ఈ ఓ సరిత కూడా తోడుఉంటూ రైతులకు ఎలాంటి సమస్యలు ఎదురైనా రైతులకు అర్థం అయ్యేలా సూచనలు చేసే అధికారులు జ్యోతి శ్రీ సరితలు అన్నారు రైతు బీమా రైతు బంధు విషయంలో అర్హులైన ప్రతి రైతుకు సమాచారం ఇచ్చి రైతుబంధు, రైతుబీమా అందేలా కృషిచేసి మంచాల మండలంలో మంచి




పేరు తెచ్చుకున్న గొప్ప వ్యవసాయ అధికారులని వారి సేవలను కొనియాడారు. సరిత

ఈ కార్యక్రమంలో
వ్యవసాయ శాఖ అధికారులు ఏ ఈ ఓ లు లింగ స్వామి, సాయిశ్రీ,
కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్
జిల్లా నాయకుడు
కొంకణి మురళి,
ఎస్టీ సెల్ మండల నాయకుడు
సపవట్ రామారావు నాయక్,
మంచాల గ్రామ కాంగ్రెస్ పార్టీ
సీనియర్ నాయకుడు
అశ్వాల బాలరాజు,
కాంగ్రెస్ పార్టీ నాయకులు
సపవట్ పాండు నాయక్,
కావేటి నర్సింగ్ రావు,
పెరక శ్రీనివాస్,
కిషన్ నాయక్
తదితరులు పాల్గొన్నారు.

## చింతపల్లి తహసిల్దార్ విజయ్ కుమార్ బదిలీ

నయాబ్ తహసిల్దార్ హర్షద్ కు పూర్తి బాధ్యతలు



**చింతపల్లి ఆగస్టు 24 శాసనసభ న్యూస్ ప్రతినిధి:** చింతపల్లి మండల తహసిల్దారుగా పనిచేసిన విజయకుమార్ శనివారం బదిలీ అయ్యారు. గత ఆరు నెలల నుండి చింతపల్లి తహసిల్దార్ గా విధులు నిర్వహిస్తూ ,హైదరాబాద్ కు బదిలీపై వెళ్లడంతో ఆయన స్థానంలో తహసిల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసిల్దార్ పనిచేస్తున్న హర్షద్ పూర్తి బాధితులు అప్పుచెప్పారు. బదిలీపై వెళ్తున్న తహసిల్దార్ ను కార్యాలయం సిబ్బంది శాలువాలు, పూలమాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది ఆర్ ఐ సునీత, ప్రశాంత్, శివ, నరసింహ్మ,తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డుపై నిలిపి ఉన్న బొలెరో వాహనాన్ని ఢీకొన్న ద్విచక్ర వాహనం

ఒకరు మృతి, మరొకరికి తీవ్ర గాయాలు



**యాచారం, ఆగస్టు 24 శాసనసభ న్యూస్ ప్రతినిధి:** రోడ్డు పైన ఆగి ఉన్న బొలెరో వాహనాన్ని ద్విచక్ర వాహనదారుడు ఢీ కొనడంతో ఒకరు మృతి, మరొకరికి తీవ్ర గాయాలైన సంఘటన శనివారం యాచారం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. యాచారం సర్కిల్ ఇన్స్పెక్టర్ శంకర్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని మాల్ గ్రామానికి చెందిన శ్యామల శివకోటి21, శ్యామల విష్ణు 14 తో కలిసి తమ గ్రామం నుండి ద్విచక్ర వాహనంపై బయలుదేరి మంచాల మండలం లింగంపల్లి గ్రామానికి వెళ్తుండగా గున్ గల్ క్రీడా మైదానం వద్దకు చేరుకోగానే రోడ్డుపైన ఎలాంటి సిగ్నల్ లేకుండా నిలిపి ఉన్న బొలెరో వాహనాన్ని బలంగా ఢీకొట్టడం జరిగింది. ప్రమాదంలో శివకోటి తలకు తీవ్రగాయాలై రక్తస్రావంతో అక్కడికక్కడే మృతి చెందాడు. గాయపడిన విష్ణు ముఖానికి గాయాలు కాగా చికిత్స కోసం ఉస్మానియా ఆసుపత్రికి తరలించి, కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

## చింతపల్లి పల్లె దావఖానను సందర్శించిన డిప్యూటీ డి ఎం హెచ్ ఓ



**చింతపల్లి, ఆగస్టు 24 శాసనసభ న్యూస్ ప్రతినిధి:** చింతపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని, పల్లె దవాఖానను డిప్యూటీ డిఎంహెచ్ ఓ కేస రవి,వైద్య ఆరోగ్య ఉప కేంద్రాన్ని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శనివారం సందర్శించారు. మండల కేంద్రంలోని పల్లె దావకానలో సిబ్బంది కొరత ఉండడంతో, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏఎన్ఎం విధులు నిర్వహిస్తున్నట్లు మండల వైద్యాధికారి శ్రీదేవి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చింతపల్లి గ్రామంలోని ఆరోగ్య ఉప కేంద్రంలో వైద్య సిబ్బంది అందుబాటులో ఉండి గ్రామ ప్రజలకు వైద్య సేవలను అందిస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు.మండలంలోని పల్లె దావకానల్లో ప్రస్తుతం వైద్య సిబ్బంది, వర్షాకాలం కావడంతో సీజనల్ వ్యాధులు ప్రబలుతున్నందున ప్రజలకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు.వైద్య సిబ్బంది విధులకు సకాలంలో హాజరు కావాలని ఎప్పటికప్పుడు గ్రామాల్లో పర్యటించి ప్రజలకు సేవలు అందించాలని సూచించారు. అనంతరం రికార్డులను పరిశీలించారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. డాక్టర్ ఇక్బాల్, వైద్య సిబ్బంది ఉన్నారు.

## సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తత అవసరం



**కల్వకుర్తి, ఆగస్టు 24 శాసనసభ న్యూస్ ప్రతినిధి:** వర్షాకాలం సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రతీ ఒక్కరు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి. గ్రామంలో విష జ్వరాలపై ఇంటింటి సర్వే ఆరోగ్యశాఖ సిబ్బంది నిర్వహిస్తున్నారు. కనుక ప్రజలు నివాస ప్రాంతాల చుట్టుపక్కల మురుగునీరు నిల్వకుండా, పిచ్చిమొక్కలు పెరగకుండా చూసుకోవాలి. కాచి వడగట్టిన గోరువెచ్చని నీటిని తాగడం, ఆహార పదార్థాలపై ఈగలు, దోమలు వాలకుండా తగు జాగ్రత్తలు ప్రజలు పాటించాలి . ఆరోగ్యపరంగా సమస్యలు తలెత్తితే వెంటనే డాక్టర్ల సూచనలు, సలహాలు తప్పకుండా పాటించాలి.

# చిన్నపిల్లలు మట్టి ఎందుకు తింటారు?



చిన్నతనంలో పిల్లలు చాలా అల్లరి చేస్తారు. చిన్నప్పుడు వాళ్లను కొట్టలేరు, తిట్టలేరు. ఇంట్లో అన్ని వస్తువులను పడేయడం, పెద్దలను కొట్టడం వంటివి చేస్తుంటారు. పిల్లలను చిన్నప్పుడు చాలా జాగ్రత్తగా కాపాడుకోవాలి. ఒక్క క్షణం వాళ్లను వదిలితే చాలు.. ఏం చేస్తారో కూడా తెలియదు. పెద్దయ్యాక పెంచడం ఒక ఎత్తు అయితే చిన్నప్పుడు పెంచడం ఇంకో ఎత్తు. పిల్లలను ఎప్పుడు ఇంట్లోనే ఉంచితే వాళ్లకు బయట ప్రపంచం తెలియదని అప్పుడప్పుడు బయటకు పంపుతారు. దీంతో వాళ్లు బయట పిల్లలతో కలిసి సరదాగా ఆడుకుంటారు. కానీ మట్టి తినడం అలవాటు చేసుకుంటారు. వాళ్లకి తెలియకుండానే మట్టి తినడం బాగా అలవాటు చేసుకుంటారు. అందులో అంత టేస్ట్ ఏముంటుందో తెలియదు. కానీ పిల్లలు చాలా ఇష్టంగా మట్టి తింటారు. అసలు పిల్లలు మట్టి తినడానికి ఎందుకు ఇష్టపెట్టుకుంటారు. వీటిని తినడం వల్ల పిల్లల్లో వచ్చే సమస్యలేంటో ఈ రోజు తెలుసుకుందాం. పిల్లల్లో ఐరన్, కాల్షియం లోపం వల్ల మట్టిని తినడానికి అలవాటు పడతారని వైద్య నిపుణులు అంటున్నారు. మట్టి తినే అలవాటు పోషకాలు తక్కువగా ఉండటం వల్లే వస్తుందట. పిల్లలు మట్టి తినడం వల్ల అనారోగ్య సమస్యలు వస్తాయి. మట్టి తినడం వల్ల శరీరంలో కిడ్నీలు దెబ్బతింటాయి. అలాగే రక్తహీనత కూడా ఏర్పడుతుంది. మట్టిలోని కీటకాలు మన శరీరంలోకి ప్రవేశిస్తాయి. దీనివల్ల పిల్లలకు కడుపు నొప్పి వంటి సమస్యలు వస్తాయి. అలాగే దంతాలు దెబ్బతినడంతో పాటు మలబద్దకం, ప్రేగులో సమస్యలు కూడా వస్తాయి. ఒకసారి తింటే పర్లేదు. కానీ రోజూ మట్టిని తినడం వల్ల వాళ్ల పెరుగుదలలో కూడా సమస్య వస్తుంది. చిన్నప్పుడే వాళ్లకు అనారోగ్య సమస్యలు వస్తే నయం చేయడం చాలా కష్టమవుతుంది. అలాగే వాళ్లకు మట్టి తినడం పెద్దయ్యే వరకు అలవాటు ఉంటుంది. కాబట్టి మట్టికి దూరంగా ఉండేలా పిల్లలను మీరే చూసుకోవాలి. చాలామంది పిల్లలో ఏడాది నుంచి ఆరేళ్ల వయస్సు లోపల ఉన్నవారిలో పది శాతం నుంచి 30 శాతం మందిలో ఈ సమస్యలు ఉన్నట్లు కొన్ని అధ్యయనాలు చెబుతున్నాయి. అయితే ఈ సమస్యలు పోషకాల లోపం వల్ల మాత్రమే కాకుండా జన్యుపరంగా కూడా వస్తాయట. మీ పిల్లలు మట్టి తింటున్నట్ల మీరు గమనిస్తే వాళ్లకు పోషకాలు ఉండే ఆహారాన్ని పెట్టండి. తాజా పండ్లు, కూరగాయలు, నువ్వులు, అవిసె గింజలు, బాదం, పెరుగు, పాలు, డ్రైఫ్రూట్స్, నట్స్, గుడ్లు, మాంసం వంటివి పిల్లలకు పెట్టాలి. మట్టి తింటున్నారని పిల్లలను మందగించవద్దు. ఇలా చేస్తే పిల్లలు మొండిగా తయారవుతారు. కాల్షియం, ఐరన్ లోపం ఉందని మీరు వాళ్లకు మంచి ఆహారం ఇవ్వాలి. బీన్స్, ఆకుపచ్చ కూరగాయలు వంటివి పిల్లలకు పెట్టాలి. వాళ్లను ఒంటరిగా వదలకుండా జాగ్రత్తగా చూసుకోవాలి. మట్టి తినడం మానేయమని మీరే వాళ్లకు అర్థం అయ్యేటట్లు చెప్పాలి. అప్పుడే వాళ్లు మట్టి తినడం మానేయడానికి ప్రయత్నిస్తారు.

# ప్రపంచంలోనే రెండో అతిపెద్దది 2492 క్యారెట్ భారీ వజ్రం లభ్యం.!



ప్రపంచంలో అత్యంత విలువైన వస్తువు ఏదైనా ఉందంటే అది కేవలం వజ్రమే. కానీ చాలా మంది బంగారమే చాలా విలువైనది అని అనుకుంటారు. కానీ బంగారం కంటే... వజ్రాలే చాలా విలువైనవి.వజ్రాలకు ఎక్కడైనా మంచి డిమాండ్ ఉంటుంది. అయితే... తాజాగా రెండో అతి పెద్ద వజ్రం తెరపైకి వచ్చింది. బోట్స్ వానాలోని సుప్రసిద్ధ వజ్రాల గని కరోవేలో వజ్రం దొరికింది. దీని బరువు 2,492 క్యారెట్లు అని ఆ దేశ ప్రభుత్వం తెలియజేసింది. దీనిని ఎక్స్-రే టెక్నాలజీ సహాయంతో గుర్తించినట్లు కెనడియన్ మైనింగ్ కంపెనీ లుకారా డైమండ్ కార్పొరేషన్ తెలిపింది. ఇది అత్యధిక నాణ్యత కలిగిన వజ్రంగా గుర్తించారు. దక్షిణాఫ్రికాలో 1905 లో 3,106 క్యారెట్ల కలినన్ వజ్రం దొరికిందని, ఆ తర్వాత దొరికిన అతిపెద్ద వజ్రం ఇదేనని పేర్కొన్నారు. కలినన్ వజ్రాన్ని జెమ్స్ గా ముక్కలు చేశారని వెల్లడైంది. వీటిలో కొన్ని జెమ్స్ బ్రిటిష్ క్రౌన్ ఆభరణాల్లో ఉన్నాయని స్పష్టం చేయడం జరిగింది. వజ్రాలు అధికంగా దొరికే దేశాల్లో బోట్స్ వానా రెండవది. ఇటీవలి సంవత్సరాల్లో ప్రపంచంలోని అతిపెద్ద వజ్రాలన్నీ ఇక్కడ దొరికినవి కావడం విశేషం. కరోవే గనిలో 2019లో దొరికిన 1,758 క్యారెట్ల సెవెలో వజ్రం ఇప్పటి వరకు రెండో అతిపెద్ద వజ్రంగా రికార్డుల్లోకి ఎక్కిందన్న మాట. దీనిని ఫ్రెంచ్ ఫ్యాషన్ హౌస్ లూయిస్ వుయిట్టన్ కొనుగోలు చేయడం జరిగింది. ఈ కల్లినన్ వజ్రాన్ని తొమ్మిది ముక్కలుగా చేశారు. వీటిలో కొన్ని జేమ్స్ బ్రిటిష్ క్రౌన్ ఆభరణాల్లో ఉన్నాయని తెలిపింది. వజ్రాలను ఉత్పత్తి చేసే ప్రపంచ దేశాల్లో బోట్స్ వానా ఒకటి కావడం విశేషం. మరోవైపు తమ దేశంలో ఇప్పటివరకు దొరికిన వజ్రాల్లో ఇదే అతి పెద్దదని బోట్స్ వానా ప్రభుత్వం ప్రకటించింది. %యవఇవ% అతిపెద్ద 2492 క్యారెట్ల వజ్రాన్ని కనుగొనడం చాలా సంతోషంగా ఉందని లూకారా డైమండ్ కార్పొరేషన్ అధ్యక్షుడు విలియం లాంబ్ చెప్పారు.

# అధికంగా తీసుకుంటే అనర్థమే..



ఒక వ్యక్తి ఆరోగ్యంగా, ఆనందంగా, ఫిట్‌గా ఉంటున్నారంటే అందుకు వారు తీసుకునే ఆహారాలు కూడా కారణం అవుతుంటాయి. అలాగే కొన్ని రకాల సమస్యలకు కూడా అవి దోహదం చేస్తుంటాయని ఆరోగ్య నిపుణులు చెప్తున్నారు. డబ్ల్యుహెచ్ఓ ప్రకారం కూడా కొన్ని రకాల ఫుడ్స్ తీసుకోవడం ఒబేసిటీ, గుండె జబ్బులు, క్యాన్సర్ వంటి అనారోగ్యాలకు దారితీస్తున్నాయి. అలాంటి జంక్ ఫుడ్స్ ఏమిటో చూద్దాం. బాయిలింగ్ ఫుడ్స్ : నిజానికి నూనెలో ఎక్కువగా వేయించిన ఆహారాలలో ఉప్పు, కారం, నూనె ఎక్కువస్థాయిలో ఉంటాయి. కెలరీలు, అన్‌హెల్తీ కొవ్వులు కూడా అధికంగా ఉంటాయి. ఇవి గుండె జబ్బులు సహా వివిధ అనారోగ్యాలకు దారితీస్తాయి. కాబట్టి ఆరోగ్యానికి ప్రమాదకరమైనవి డబ్ల్యుహెచ్ఓ కూడా పేర్కొన్నది.అధిక చక్కెరలు : వరల్డ్ వైడ్‌గా డయాబెటిస్, ఒబేసిటీ, అధిక రక్తపోటు వంటి సమస్యలకు అధిక చక్కెర వాడకం కూడా కారణం అవుతోందని నిపుణులు చెప్తున్నారు. ఇది కాలేయం, ప్యాంక్రియాస్, మెటబాలిక్ సిస్టంను కూడా దెబ్బతీస్తుంది. అలాగని చక్కెర తీసుకోవడం పూర్తిగా మంచిది కాదని కాదు. కానీ మితంగా తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. రిఫైన్డ్ ఫుడ్స్ : పాస్తా, వైట్ బ్రెడ్ వంటివి షుగరింగ్ స్నాక్స్‌లో ఉండే రిఫైన్డ్ కార్బో హైడ్రేట్లు అన్‌హెల్తీ ఫుడ్స్ జాబితాలో ఉన్నాయి. ఇవి రక్తంలో షుగర్ అండ్ ఇన్సులిన్ లెవల్స్‌ను పెంచడంలో సహాయపడతాయి. కాబట్టి ఎక్కువగా ప్రాసెస్ చేయడినవి కాకుండా తృణ ధాన్యాలు, బార్లీ, మిల్లెట్స్ వంటి కార్బో హైడ్రేట్లను ఆహారంలో భాగంగా తీసుకోవడం మంచిది. కాఫీ : ప్రస్తుతం కాఫీ, టీలు లేనిదే చాలామందికి పొద్దు గడవదు. కానీ వీటిని అధికంగా తీసుకోవడంవల్ల తలనొప్పి, నిద్రలేమి, అధిక రక్తపోటు, అలసట వంటి సమస్యలు తలెత్తే అవకాశాలు ఉంటాయి. అలాగే కెఫిన్ ఎక్కువగా తీసుకోవడం గుండె జబ్బులు, జీర్ణ సమస్యలతో ముడిపడి ఉంది. కాబట్టి లిమిటెడ్‌గా తీసుకోవడం మంచిది. సాల్ట్ : శరీరంలో ద్రవం సమతుల్యతకు, సరైన హృదయ స్పందన రేటుకు, నరాల ఉత్తేజానికి, కండరాల సంకోచానికి సోడియం చాలా ముఖ్యం. అయినప్పటికీ పరిమితికి మించి వినియోగిస్తే హైబీపీ, కార్డియో వాస్క్యులర్ ఇష్యూస్‌కు కారణం అవుతుందని ఆరోగ్య నిపుణులు పేర్కొంటున్నారు. పొటాటో చిప్స్ : అలాగే చిప్స్ మైక్రోవేవ్ పాప్‌కార్న్ వంటి ప్రాసెస్ చేసిన స్నాక్స్‌లో అన్‌హెల్తీ కొవ్వులు, ఉప్పు, కేలరీలు ఎక్కువగా ఉంటాయి. కాబట్టి ఇవి కూడా తరచూ తినడం ప్రమాదకరం. సాసేజ్ : పంది మాంసం, సాసేజ్ వంటి అధికంగా ప్రాసెస్ చేసిన మాంసాలలో కూడా సోడియం, నైట్రేట్లు అధికంగా ఉంటాయి. ఇవి క్యాన్సర్ రిస్కును పెంచుతాయి. జీర్ణ వ్యవస్థపై కూడా ప్రతికూల ప్రభావం చూపుతాయి. కాబట్టి వాటిని తీసుకోకపోవడం మంచిది. డబ్ల్యుహెచ్ఓ కూడా రిస్క్ ఆహారాల జాబితాలో పేర్కొన్నది.

# నిత్యజీవితంలో అభివృద్ధి వ్యూహాలు

అనుకున్నది సాధించలేక నిరాశకు గురవుతున్నారా? కెరీర్‌లో ఏ అంశానికి ప్రయారిటీ ఇవ్వాలనే సందేహాలు వెంటాడుతున్నాయా?, మీరున్న రంగంలో ఎలా ఎదగాలన్న విషయాల్లో ఆందోళన చెందుతున్నారా? ఇలాంటి వాటికి చక్కటి పరిష్కార మార్గాల్లో 'స్వీయ అభివృద్ధి వ్యూహాలు' కూడా ఉన్నాయంటున్నారు మానసిక నిపుణులు. అవేమిటి? ఎలా ప్రభావితం చేస్తాయి? ఎలా అలవర్చుకోవాలి? తదితర విషయాలు తెలుసుకుందాం. నిత్య జీవితంలో అనేక అంశాలు మనల్ని ప్రభావితం చేస్తుంటాయి. మానసిక, శారీరక ఆరోగ్యాలు కూడా ప్రత్యక్షంగానో, పరోక్షంగానో ఎఫెక్ట్ చూపుతుంటాయి. వ్యక్తిగత, సామాజిక, వృత్తి జీవితాల్లో సక్సెస్ అండ్ ఫెయిల్యూర్స్‌కు కారణం అవుతుంటాయి. అలాంటప్పుడు కొన్ని సెల్ఫ్ ఇంప్రూవ్‌మెంట్ స్ట్రాటజీస్‌తో మనల్ని మనం తీర్చి దిద్దుకోవచ్చునని నిపుణులు చెప్తున్నారు. ప్రధానంగా మానసిక ఆరోగ్యం, శారీరక దృఢత్వం, నాణ్యమైన నిద్ర, ఒత్తిడిని ఎదుర్కొనే పద్ధలు, సానుకూల సంబంధాలు మన స్వయం ఎదుగుదలకు దోహదపడతాని పేర్కొంటున్నారు ఎక్స్‌పర్ట్స్. మెంటల్ అండ్ ఫిజికల్ హెల్త్ మన స్వీయ ఎదుగుదలలో కీలకపాత్ర పోషిస్తుంది. ఒక వ్యక్తి సక్సెస్ సాధించాలంటే బాడీ అండ్ మైండ్‌కి మధ్య సమన్వయం కూడా ముఖ్యమేనని పలు అధ్యయనాలు కూడా పేర్కొన్నాయి. అంటే ఇక్కడ ప్రతికూల ఆలోచనలు కలిగిన జీవన శైలిని మార్చుకోవాల్సిన అవసరం ఉంటుంది. మనం చేయగలిగే చిన్న చిన్న మార్పులు కూడా కొన్నిసార్లు మానసిక, శారీరక ఆరోగ్యంపై సానుకూల ప్రభావం చూపడం ద్వారా మేలు చేస్తాయి. స్వయం అభివృద్ధికి దోహదం చేస్తాయి. ఉదాహరణకు జంక్ ఫుడ్, మద్యపానం, ధూమపానం వంటివి మానేయడం వంటివి కూడా ఇందులో భాగమే. ఉరుకుల పరుగుల జీవితంలో కొన్నిసార్లు హెల్తీ స్లీప్ షెడ్యూల్ మెయింటైన్ చేయడం కూడా ఈ రోజుల్లో కష్టం అవుతోందని కొందరు చెప్తుంటారు. కానీ స్లీప్‌లెస్ రొటీన్స్ తీవ్రమైన పరిణామాలకు దారితీస్తాయి. మెంటల్ అండ్ ఫిజికల్ హెల్త్‌పై ప్రభావం చూపుతాయి. ఏకాగ్రత కోల్పోవడం, జ్ఞాపక శక్తి తగ్గడం, చేస్తున్న పనిలో నాణ్యత లోపించడం, యాక్టివ్‌నెస్ తగ్గడం వంటివి జరుగుతాయి. క్రమంగా మెంటల్ డిజార్డర్‌కు దారితీయవచ్చు. కాబట్టి సరైన స్లీప్ షెడ్యూల్‌ను పాటించాలంటున్నారు నిపుణులు. మీ స్వీయ అభివృద్ధి వ్యూహాల్లో భాగంగా క్వాలిటీ స్లీప్ చేర్చుకోవడం ద్వారా చాలా విషయాల్లో సానుకూల మార్పులు సాధ్యం అవుతాయి. చాలా మంది మానసిక ఒత్తిడి నుంచి బయట పడటానికి లేదా రిలాక్స్ అవడానికి నిద్ర మాత్రమే ఏకైక మార్గం అనుకుంటారు. కానీ దాంతోపాటు రోజువారీ ప్రణాళికలో చేర్చుకోదగ్గ అనేక అంశాలు ఉన్నాయి. ముఖ్యంగా యోగా, మెడిటేషన్, ఒంటరిగా గడపడం, నిశ్శబ్ద వాతావరణంలో కూర్చొని ప్లాన్ చేసుకోవడం, డీప్ బ్రీతింగ్స్, వంటివి మీలోని మానసిక ఒత్తిడిని దూరం చేస్తాయి. యాక్టివ్‌నెస్ పెంచుతాయి. సంతోషానికి, మైండ్ ఫుల్ నెస్‌కు కారణం అవుతాయి. కాబట్టి వీటిని బెస్ట్ సెల్ఫ్ ఇంప్రూవ్ మెంట్ స్ట్రాటజీగా నిపుణులు పేర్కొంటున్నారు. రోజుకూ 5 నుంచి 20 నిమిషాల డీప్ బ్రీతింగ్ ఎక్సర్‌సైజ్ చేయడం మానసిక ఆనందానికి, స్వీయ అభివృద్ధికి దోహదం చేస్తుంది. ఇతరులతో సత్సంబంధాలు కూడా స్వీయ అభివృద్ధికి దోహదం చేస్తాయని నిపుణులు చెప్తున్నారు. ముఖ్యంగా చుట్టు పక్కల వ్యక్తులతో చర్చించడం మీలో స్థిరత్వానికి, మానసిక దృఢత్వానికి దోహదం చేస్తాయి. పరస్పర సహకారం, ఆలోచనలు షేర్ చేసుకోవడం ఒత్తిడి భావాల నుంచి మిమ్మల్ని బయట పడేస్తాయి. దీంతోపాటు మీకు ఇష్టమైన పనులు, వ్యాయామాలు, రోజువారీ కార్యకలాపాలు కూడా స్వీయ అభివృద్ధిలో కీలకపాత్ర పోషిస్తాయంటున్నారు నిపుణులు. అలాగే స్వీయ సంరక్షణ, స్వయం ఎదుగుదల అంశాలపై కేంద్రీకరించడం, టాక్సిక్ రిలేషన్స్‌కు దూరంగా ఉండటం వంటివి సెల్ఫ్ ఇంప్రూవ్‌మెంట్ స్ట్రాటజీస్‌గా ఉపయోగపడతాయి. మిమ్మల్ని సక్సెస్ వైపు నడిపిస్తాయి.



# సిద్దార్థ్ మల్హోత్రతో శ్రీలీల రొమాన్స్!



ఒకానొక దశలో శ్రీలీల నటించిన సినిమా శుక్రవారానికి ఒకటి విడుదలయ్యేది. అసలు ఈ అమ్మాయి ఇన్ని సినిమాలకు డేట్స్ ఎలా ఇస్తుంది? అనే విషయంపై ఫిల్మ్ వర్గాల్లో చర్చలు ఓ రేంజ్‌లో జరిగాయి.అయితే.. అన్ని సినిమాలు చేసినా విజయాలు మాత్రం అరాకొరే. ధమాకా, భగవంత్ కేసరి సినిమాలు మినహాయిస్తే చెప్పుకోదగ్గ విజయాలు ఈ ముద్దుగుమ్మకు రాలేదనే చెప్పాలి. అందుకే.. రాశి కంటే వాసి ముఖ్యమని భావిస్తున్నది శ్రీలీల. అవకాశాలు వస్తున్నా ఆచితూచి నిర్ణయాలు తీసుకునే పనిలో ఉంది. తాజాగా ఓ అగ్ర హీరో సినిమాలో ఐటమ్ సాంగ్ కోసం శ్రీలీలను కలిస్తే సున్నితంగా తిరస్కరించిందని ఫిల్మ్ వర్గాల టాక్. ఇదిలావుంటే.. ప్రస్తుతం శ్రీలీల చేస్తున్న సినిమాలు ఉస్తాద్ భగత్‌సింగ్, ఆర్‌టీ 75. బాలకృష్ణ తనయుడు మోక్షజ్ఞ డెబ్యూ మూవీలో కూడా శ్రీలీల పేరే ఎక్కువ వినిపిస్తున్నది. ఇదిలావుంటే.. బాలీవుడ్‌లో సిద్దార్థ్ మల్హోత్ర కథానాయకుడిగా నటిస్తున్న 'మిట్టి' చిత్రంలో శ్రీలీల ఓ కీలక పాత్ర పోషించనుందని బాలీవుడ్ మీడియాలో కథనాలు ప్రసారమవుతున్నాయి. కథాగమనంలో తన పాత్ర కీలకంగా ఉండటంతో శ్రీలీల ఈ సినిమాకు వెంటనే అంగీకరించిందని తెలిసింది. అక్టోబర్‌లో ఈ సినిమా ప్రారంభం కానున్నదట. వీటితోపాటు తమిళంలో కూడా రెండు సినిమాలకు ఈ అందాలభామ సంకతం చేసినట్టు తెలుస్తున్నది. ఏది ఏమైనా.. దూకుడు తగ్గించి, ప్రణాళికాబద్ధంగా ముందుకెళ్తున్న ఈ తెలుగమ్మాయికి ఇకనైనా విజయాలు పలకరిస్తాయో లేదో చూడాలి.



# మోస్ట్ పాపులర్ హీరోగా మరోసారి ప్రభాస్

పాన్ ఇండియా స్టార్‌గా ప్రభాస్ మొదటి స్థానానికి ఎదిగిన విషయం తెలిసిందే. తాజాగా ఆయన నటించిన సలార్, కల్కి సినిమాలతో వరుస విజయాలను అందుకున్నారు. ఆర్మాక్స్ విడుదల చేసిన మోస్ట్ పాపులర్ హీరోల జాబితాలో మరోసారి టాప్‌లో ప్రభాస్ నిలిచారు. జులై నెలకు సంబంధించి దేశవ్యాప్తంగా పాపులర్ హీరోల జాబితా ఈ సంస్థ తాజాగా విడుదల చేసింది. పాపులర్ హీరోల లిస్టులో షారూక్‌ఖాన్, అక్షయ్ కుమార్, సల్మాన్‌ఖాన్ వంటి హీరోలను దాటేసి మరోసారి ప్రభాస్ టాప్ పొజిషన్‌లో కొనసాగుతున్నారు. ఇక రెండోస్థానంలో కోలీవుడ్ హీరో విజయ్ దళపతి, నాలుగో స్థానంలో మహేష్‌బాబు, ఐదోస్థానంలో ఎన్టీఆర్, ఏడోస్థానంలో అల్లు అర్జున్, తొమ్మిదో స్థానంలో రామ్‌చరణ్, పదో స్థానంలో తలా అజిత్‌కుమార్ నిలిచారు. మూడు, ఆరు, ఎనిమిది స్థానాల్లో షారూక్, అక్షరు, సల్మాన్‌ఖాన్ ఉన్నారు. మే,జూన్ నెలల్లో కూడా ప్రభాస్ టాప్ ఒన్‌లో ఉన్న విషయం తెలిసిందే.

# మరో వెబ్ సిరీస్‌లో రీతూ వర్మ

తెలుగుతో పాటు తమిళంలోనూ హీరోయిన్‌గా చక్కని గుర్తింపును అందుకుంది రీతూ వర్మ. ప్రస్తుతం ఆమె లీడ్ రోల్‌లో ఓ వెబ్ సిరీస్ తెరకెక్కుతోంది. 'శ్రీకారం' లాంటి సందేశాత్మక చిత్రంతో ఆకట్టుకున్న కిషోర్ బి..ఈ సిరీస్‌ను డైరెక్ట్ చేస్తున్నాడు. సుధాకర్ చాగంటి నిర్మిస్తున్నారు. మిస్టిక్ ఎలిమెంట్స్‌తో సాగే రొమాంటిక్ కామెడీ ఎంటర్‌టైనర్ ఇదని తెలుస్తోంది. శరవేగంగా షూటింగ్ జరుగుతోంది. ఇప్పటికే డెబ్బై శాతం వరకూ చిత్రీకరణ పూర్తయినట్టు సమాచారం. ఈ నెలాఖరులో కొత్త షెడ్యూల్ మొదలవబోతున్నట్టు తెలుస్తోంది. ప్రముఖ ఓటీటీ సంస్థ డిస్నీ ప్లస్ హాట్‌స్టార్‌లో ఇది స్ట్రీమింగ్‌కు రానుంది. 'మోడ్రన్ లవ్ హైదరాబాద్' అనే ఆంథాలజీ సిరీస్‌తో ఓటీటీ ఎంట్రీ ఇచ్చిన రీతూ వర్మకు ఇదో రెండో వెబ్ సిరీస్. యువ హీరోలు శివ కందుకూరి, 'బుట్టబొమ్మ' ఫేమ్ సూర్యలతో పాటు సుబ్బరాజు, అభినయశ్రీ ఇతర ముఖ్యపాత్రలు పోషిస్తున్నారు. వెంకట్ సి దిలీప్ సినిమాటోగ్రాఫర్. 'రాజావారు రాణిగారు' ఫేమ్ జే క్రిష్ సంగీతం అందిస్తున్నాడు.





# కమల్ సలహాతో ఆ సమస్య వెంటనే తీరిపోయింది

రజనీకాంత్ తాజాగా తన 'దళపతి'నాటి రోజుల్ని గుర్తు చేసుకున్నారు. ఆ సినిమా షూటింగ్‌లో జరిగిన ఓ సంఘటన గురించి ఆయన చెబుతూ.. "దళపతి'లో అమ్రీష్‌పురీ పాత్ర మెయిన్ విలన్. క్రూరుడైన రాజకీయనాయకుడిగా నటించారాయన. ఆయన కాంబినేషన్‌లో ఓ సన్నివేశం ఉంది. సినిమాలో చాలా ముఖ్యమైన సన్నివేశం అది. ఆ సీన్‌లో ఆయనతో నేను సవాల్ విసురుతా. మణిరత్నం ముందే చెప్పారు 'ఈ సీన్ చాలా కీలకం.. మీరు ఎంత బాగా చేస్తే ఆ సీన్ అంతబాగా పండుతుంది' అని. నేను కూడా ఛాలెంజ్‌గా తీసుకున్నా. అయితే ఎన్నిసార్లు ఎన్ని విధాలుగా చేసినా మణిరత్నం మాత్రం తృప్తి పడటంలేదు. లెక్కలేనన్ని టేకులు తీసుకున్నా. కానీ ఓకే మాత్రం అవ్వడంలేదు. చివరికి నాపై నేను నమ్మకం కోల్పోయే పరిస్థితికొచ్చా. ఏం చేయాలో అర్థం కాక, షూటింగ్‌కి కాస్త గ్యాప్ రాగానే నా మిత్రుడు కమల్‌హాసన్‌కి కాల్ చేసి, విషయం చెప్పా. తను నవ్వి.. 'ఇలాంటిది జరుగుతుందని ముందే తెలుసు. ఓ పనిచెయ్.. ఆ సన్నివేశాన్ని మణిరత్నాన్ని నటించి చూపించమను.' అని సలహా ఇచ్చారు. తను చెప్పింది పాటించా. వెంటనే సమస్య తీరిపోయింది. నేనేం చేస్తే దాన్నే ఓకే చేశారు.' అంటూ నవ్వుతూ చెప్పుకొచ్చారు రజనీ. ఈ జ్ఞాపకంతో రజనీ, కమల్‌ల స్నేహం ఎంత బలమైందో మరోసారి అర్థమైంది.